

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



దక్షిణ చైనా సముద్రంపై క్వాడ్ తీవ్ర ఆందోళన

: fb.com/vaartha Digital

03-07-2025 గురువారం


# రేపు ప్రకాశం జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ పర్యటన



**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం** మరియు జనసేన అధినేత పవన్ కల్యాణ్ రేపు (జూలై 4) ప్రకాశం జిల్లా పర్యటనలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలోని నరసింహాపురంలో ఆయన సందర్శించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి కాగా, శాసనసభ నియోజకవర్గం లోపల ఆయనకు భారీ స్వాగతం కల్పించేందుకు జనసేన నాయకులు, కార్యకర్తలు సిద్ధమయ్యారు. తాగునీటి పథకం శంకుస్థాపన పవన్ కల్యాణ్ పర్యటనలో ప్రధాన కార్యక్రమం నరసింహాపురంలోని రూ.1,290 కోట్ల విలువైన తాగునీటి పథకం పనులకు శంకుస్థాపన చేయడం. ఈ పథకం పూర్తయ్యేతో ప్రకాశం జిల్లా ప్రజలకు శుద్ధమైన తాగునీటి సమస్య నుంచి విముక్తి లభించనుంది. ఇది ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజోపయోగ కార్యక్రమాలలో భాగంగా కీలక మైలురాయిగా పరిగణించబడుతోంది. బహిరంగ సభలో పవన్ ప్రసంగం శంకుస్థాపన అనంతరం నరసింహాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ పాల్గొని ప్రసంగించనున్నారు. ఉదయం 9.45గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి హెలికాప్టర్లో బయలుదేరి, మధ్యాహ్నం 2.40గంటలకు తిరిగి గన్నవరం చేరుకుంటారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి చాటించనున్నారు. జనసేన కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సభను విజయవంతం చేయాలని కృషి చేస్తున్నారు.

## టీటీడీ అక్రమాలపై చంద్రబాబుకు లేఖ రాస్తానన్న ఎంపీ లక్ష్మణ్



**బీజేపీ రాజ్యసభ సభ్యుడు** డా. కె. లక్ష్మణ్ టీటీడీ వ్యవహారాల్లో గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ఈ రోజు ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ పాలకమండలి అవినీతిమయమైందని, గతంలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసిందని, స్వామి వారి లడ్డూలో జరిగిన కల్తీతో భక్తులు ఆందోళన వ్యక్తం చేశారన్నారు. తాను గత పాలనలో టీటీడీలో జరిగిన అక్రమాలపై విచారణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాస్తానని చెప్పారు. అక్రమాలకు పాల్పడిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలన్నారు లక్ష్మణ్. భక్తుల్లో ఆందోళన ఆయుర్వేద మందులను తయారీ చేసే యంత్రాలు రూ.3.90 కోట్ల రూపాయలను పెట్టి నాసిరకం యంత్రాలను కొన్నారు పరకామణి, అన్నదానంలో నాసిరకం భోజనం, ఆయుర్వేదం ఫార్మసీలో యంత్రాల కొనుగోలు, లడ్డూ ల్లో కల్తీ వంటివి భక్తుల్లో ఆందోళన కలిగిస్తుంద్ది అన్నారు. లక్ష్మణ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ఆయన, టీటీడీ ప్రాధాన్యతల ఉల్లంఘనలకు పాల్పడుతున్న చంద్రబాబు నాయుడుకు లేఖ రాస్తానని ప్రకటించారు. దేవాదాయ శాఖలో జరుగుతున్న అవినీతి, ఆడిట్‌లో కనిపించిన అక్రమాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. టీటీడీ సేవల పట్ల ప్రజల మనోభావాలను ద్రోహం చేసే పనులు చేయడం, దేవస్థానాల ఆస్తులను అన్యాయంగా దుర్వినియోగం చేయడం.

## జూనియర్ కాలేజీల్లో 273 పోస్టుల భర్తీ: రేవంత్ రెడ్డి

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి** విద్యాశాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అనేక సంస్కరణలను ప్రకటించారు. ఈ సమీక్షలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల, ఇంటర్మీడియట్ విద్య నాణ్యత మెరుగుదల, కొత్త పోస్టుల మంజూరు వంటి అంశాలపై చర్చ జరిగింది. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు తెలంగాణలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు మరొకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే తొలి విడత పాఠశాలల కోసం స్థల సేకరణ పూర్తయిందని, ఇకపై రెండో విడత పాఠశాలల నిర్మాణాలపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇంతకుముందు హైదరాబాద్ మినహా 105 నియోజకవర్గాల్లో ఒక్కో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించగా, ఇప్పుడు నియోజకవర్గానికి రెండు పాఠశాలలు నిర్మించాలని సీఎం వెల్లడించడం గమనార్హం. ఈ సమీక్ష సందర్భంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల భవనాల నమూనాలను, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం భవనం నమూనాను ముఖ్యమంత్రి పరిశీలించి కొన్ని మార్పులు సూచించారు. ప్రతి యంగ్ ఇండియా పాఠశాలలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. స్కూళ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్మాణాల పురోగతిపై ప్రతి వారం తనకు



నివేదిక సమర్పించాలని, త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యపై దృష్టి పదో తరగతిలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్తీర్ణులవుతున్నప్పటికీ, ఇంటర్ పూర్తయ్యేసరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్ పాస్ పర్సెంటేజ్ ఎందుకు తగ్గుతుందో కారణాలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్ దశ కీలకమైందని, ఈ సమయంలో వారికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇంటర్ పూర్తి చేసేలా చూడాలని, చేరికలతో పాటు వారి హాజరుపైనా దృష్టి సారించాలనిముఖ్యమంత్రి తెలిపారు. >>2



## ఫోన్ ట్యాపింగ్ జరిగిందా?

**తెలంగాణలోని ఫోన్ ట్యాపింగ్ కేసు** కొత్త మలుపు తిరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఈ కేసులో కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు దగ్గరగా ఉన్నవారికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం నోటీసులు జారీచేసిందని ఆమె తెలిపారు. ఈ కేసు వెనుక రాజకీయ లక్ష్యాలే ఉన్నాయంటూ ఆమె సూచించారు. నిష్పాక్షిక దర్యాప్తు జరగాలని కోరుతూ, ప్రభుత్వ యంత్రాంగాన్ని సద్వినియోగం చేసుకోవద్దని ఆమె వ్యాఖ్యానించారు. కేసీఆర్ గారు ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోరు"కవిత మాట్లాడుతూ, కేసీఆర్ గారు భోళాశంకరుడిలా ఉంటారు. ఇలాంటి చిన్న చిన్న విషయాల్లో జోక్యం చేసుకొని తన స్థాయిని దిగజార్చుకునే వ్యక్తి కాదని" పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేసీఆర్ తన కుటుంబసభ్యుల ఫోన్లుట్యాప్ చేయించారంటూ వచ్చిన ఆరోపణలు బాధాకరమని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా తమ ఫోన్లు ట్యాప్ చేయడం అనేదిసరికాదని ఆమె వ్యాఖ్యానించారు."సత్యాన్ని సమయం వెల్లడిస్తుంది" కిందివాళ్లు ఏమైనా తప్పు చేశారు? లేదా? అనేది సమయమే నిరూపిస్తుంది. కానీ కేసీఆర్ గారిపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవే," అని కవిత స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ కేసును ఊదరగొడుతున్నారని ఆమెఅభిప్రాయ పడ్డారు. ఈ వ్యవహారంపై నిజాలు వెలుగులోకి రావాలని, విచారణ పక్షపాతం లేకుండా జరగాలని ఆమె కోరారు. ఈ వ్యాఖ్యలతో మరోసారి ఫోన్‌ట్యాపింగ్ కేసు చర్చనీయాంశంగా మారింది.

### తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం వద్ద అగ్నిప్రమాదం



**తిరుపతి గోవిందరాజస్వామి** ఆలయం వద్ద భారీ అగ్నిప్రమాదం: ప్రాణ నష్టం లేదు, ఆస్తి నష్టంపై అంచనా తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయం సమీపంలో ఈరోజు వేకువజామున సంభవించిన భారీ అగ్నిప్రమాదం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. తెల్లవారుజామున నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఆలయానికి అత్యంత సమీపంలో ఉన్న రెండు దుకాణాల్లో ఈ ప్రమాదం సంభవించింది. తొలుత ఒక దుకాణంలో మంటలు ప్రారంభమయ్యాయని, అవి క్షణాల్లోనే పక్క దుకాణానికి వ్యాపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అంతేకాకుండా, ఆలయం ముందు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలువ పందిళ్లకు కూడా మంటలు వ్యాపించడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. మంటలు ఆకాశంలోకి ఎగిసిపడుతుండటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయింది. ఈ దృశ్యం చూసిన స్థానికులు భయంతో వణికిపోయారు. ఆలయానికి సమీపంలో ప్రమాదం జరగడంతో భక్తులు, స్థానికులు తీవ్ర ఆందోళన చెందారు. >>2

### సనత్‌నగర్‌లో పేలిన రిఫ్రిజిరేటర్.. తప్పిన ప్రమాదం



**హైదరాబాద్ నగరంలోని సనత్‌నగర్‌లో** పెను అగ్నిప్రమాదం తృటిలో తప్పింది. ఓ ఇంట్లో రిఫ్రిజిరేటర్ భారీ శబ్దంతో పేలిపోవడంతో మంటలు చెలరేగాయి. అదృష్టవశాత్తు ఈ ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. కానీ, ఇంట్లోని సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతైంది. మంటల్లో ఇంటి సామాగ్రి సర్వనాశనం వివరాల్లోకి వెళితే.. సనత్‌నగర్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్‌లో నివాసం ఉంటున్న సత్యనారాయణ అనే వ్యక్తి ఇంట్లో గురువారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఇంట్లో ఉన్న ఫ్రిజ్ ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలిపోయింది. వెంటనే మంటలు వ్యాపించి ఇంట్లోని ఫర్నిచర్, ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లడంతో పెను ముప్పు తప్పింది. అప్రమత్తంగా స్పందించిన ఫైర్ డిపార్ట్‌మెంట్ ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, హైడ్రా >>2

## దక్షిణ చైనా సముద్రంపై క్వాడ్ తీవ్ర ఆందోళన



**దక్షిణ చైనా సముద్రంలో** జరుగుతున్న పరిణామాలు క్వాడ్ దేశాలకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నాయని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. వాషింగ్టన్ లో జరిగిన క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో ఈ అంశంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఆసియాపసిఫిక్ ప్రాంతంలో భౌగోళికంగా, వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాంతాల్లో దక్షిణ చైనా సముద్రం ఒకటి. ఇక్కడ చైనా ఆక్రమణలు చేయడం సహా ఇతర దేశాల నావికా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తోంది. క్వాడ్ దేశాల ఉమ్మడి స్థైర్యం దీంతో చైనా చర్యలపై భారత్ సహా క్వాడ్ దేశాలు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశాయి. అమెరికా, భారత్ ఆస్ట్రేలియా, జపాన్ సభ్యులుగా ఉన్న క్వాడ్, ఈ సముద్ర మార్గాన్ని శాంతియుతంగా ఉంచేందుకు పరస్పరం కట్టుబడి ఉందని జైశంకర్ స్పష్టం చేశారు. దక్షిణ చైనా సముద్రం అంశం మాకు అత్యంత కీలకం. ఇది అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యం గల సముద్ర మార్గం. ఇక్కడ వివాదాలు తలెత్తకుండా ఉండాలని క్వాడ్ సభ్యుల అభిప్రాయంఇండో పసిఫిక్‌లో శాంతికి క్వాడ్ కృషి ఈ సమావేశంలో ఇండోపసిఫిక్ ప్రాంతంలోని వ్యూహాత్మక, ఆర్థిక అంశాలపై, భాగస్వామ్య దేశాలతో కలసి శాంతి, భద్రత, అభివృద్ధిని ఎలా ప్రోత్సహించాలన్న దానిపై చర్చించామని జైశంకర్ తెలిపారు. ఫిన్‌టెక్, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో భాగస్వామ్యాన్ని విస్తరించాలన్న ఆలోచనతో ఉన్నట్లు వెల్లడించారు. ప్రాంతంలోని అన్ని దేశాలు స్వేచ్ఛగా ఉండేలా చూడాలన్నదే క్వాడ్ సంకల్పమని చెప్పారు. సముద్రంలో ప్రమాదకర పరిస్థితులపై ఆగ్రహం దక్షిణ చైనా సముద్రంలో చైనా 9డాష్ లైన్ విధానాన్ని అమలు చేయడం, వివాదాస్పద దీవులను మిలిటరైజ్ చేయడం భారత్, క్వాడ్ దేశాలకు ఆందోళన కలిగిస్తోంది. చైనా చర్యలను యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది లా ఆఫ్ ది సీ (యూఎన్ సీఎల్ఓసీ) ఉల్లంఘనగా భారత్ భావిస్తోంది. ఈ క్రమంలో క్వాడ్ సమావేశం అనంతరం సభ్య దేశాలు ఉమ్మడి ప్రకటనను విడుదల చేశాయి. దక్షిణ, తూర్పు చైనా సముద్రాల్లో జరుగుతున్న ఆక్రమణలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ప్రస్తుత స్థితిని మార్చే చైనా ఏకపక్ష చర్యలపై మండిపడ్డాయి. నేవీ, విమానాల స్వేచ్ఛకు అడ్డుపడటం, కోస్ట్ గార్డ్ నౌకలు, సైనిక విమానాల ద్వారా ప్రమాదకర పరిస్థితులను సృష్టించడంపై తీవ్రమైన నిరసనను వ్యక్తం చేశాయి. ఇవన్నీ శాంతి, భద్రతకు ముప్పుగా మారుతున్నాయని చెప్పాయి. ఇండోపసిఫిక్‌లో శాంతి కోసం క్వాడ్ వ్యూహం యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్(యూఎన్ సీఎల్ఓఎస్) ప్రకారమే క్వాడ్ దేశాలు నేవీ స్వేచ్ఛ, నిర్బంధ రహిత వాణిజ్యం వంటి అంశాలను పూర్తిగా సమర్థిస్తున్నట్లు ప్రకటించాయి. వివాదాస్పద ద్వీపాల మిలిటరైజేషన్ పట్ల కూడా క్వాడ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. భారత్ తన ఆర్థిక అభివృద్ధి, వ్యాపార మార్గాలు, పెరుగుతున్న నౌకా రవాణా, సముద్ర భద్రత పరిరక్షణ కోణంలో దక్షిణ చైనా సముద్రాన్ని అత్యంత కీలకంగా భావిస్తోంది. ఈ సముద్ర మార్గంలో భారత్‌కు చెందిన వాణిజ్య నౌకల రాకపోకలు అత్యధికంగా ఉంటాయి. ఇది ఇండోపసిఫిక్ వ్యూహంలో భాగంగా మాలాక్కా స్ట్రెయిట్ ద్వారా చైనా, ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాలతో భారత్ నిర్వహించే వాణిజ్యంలో ఇది అత్యంత కీలకమైన మార్గం. భారత్‌కు దక్షిణ చైనా సముద్రం ఎందుకు కీలకం? భారత వాణిజ్య నౌకా రవాణాలో ఈ మార్గం కీలకం మాలాక్కా స్ట్రెయిట్ ద్వారా చైనా, ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాలతో వాణిజ్య సంబంధాలు, భద్రత, ఆర్థిక ప్రయోజనాలు, వ్యూహాత్మక భద్రత కోసం ఈ సముద్ర మార్గం కీలకం. చైనా ఏకపక్ష చర్యలను ఖండన, దక్షిణ, తూర్పు చైనా సముద్రాల్లో స్వేచ్ఛా రవాణాకు మద్దతు, విమానాలు, నౌకల కదలికలను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించటం, శాంతిని భంగం చేసే చర్యలకు వ్యతిరేకంగా ఉమ్మడి ఆందోళన.

## బంగాళాఖాతంలో ద్రోణి ప్రభావం.. పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**ఆంధ్రప్రదేశ్ వాసులకు వాతావరణ** శాఖ కీలక సూచనలు జారీ చేసింది. దేశం మొత్తం మీద వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుండగా, దాని ప్రభావం రాష్ట్రంపైనా పడనుందని తెలిపింది. జార్ఖండ్ పరిసరాల్లో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం బలహీనపడినప్పటికీ, ద్రోణి ప్రభావం మాత్రం కొనసాగుతోందని స్పష్టం చేసింది. ద్రోణి రాజస్థాన్ నుంచి మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం దాకా విస్తరించి ఉంది. ఈ ద్రోణి ప్రభావంతో వచ్చే మూడు రోజుల్లో ఏపీ లోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇవాళ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. విపత్తుల నిర్వహణ మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంద్ది అని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. బుధవారం రాత్రి శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్ని అని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ద్రోణి



ప్రభావంతో సముద్రం అలజడిగా మారిందని, మత్స్యకారులు సోమవారం వరకు వేటకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు. అంతేకాదు ఈ ద్రోణి ప్రభావంతో మంగళవారం ఉదయం నుంచి బుధవారం రాత్రి వరకు ఏపీలో పలు జిల్లాల్లో వానలు పడ్డాయి. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు అత్యధికంగా ఏలూరు జిల్లా వేలేరుపాడులో 10 సెంటీమీటర్లు, అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరంలో 9 సెంటీమీటర్లు, ఏలూరు జిల్లా కుకునూరులో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బుధవారం విజయనగరం, అనకాపల్లి అల్లూరి సీతారామరాజు, కర్నూలు, వైఎస్సార్ కడప, నంద్యాల తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడ్డాయి. కర్నూలు జిల్లా ఆదోనిలో 6.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అత్యధిక వర్షపాతం. ఈ వర్షాలు సోమవారం వరకు కొనసాగే అవకాశం ఉందంటోంది ప్రభుత్వం.

## వెల్వడం ఊరి ప్రజలకు క్షమాపణలు చెప్పిన మంత్రి

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ముఖ్య** పాత్ర పోషిస్తున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్, మరియు పురపాలక శాఖ మంత్రి నారా లోకేష్, ప్రజల సమస్యలపై సోషల్ మీడియా వేదికగా సత్వరంగా స్పందిస్తున్న తీరు ప్రశంసనీయంగా మారింది. ముఖ్యంగా ట్విట్టర్ వేదికగా ప్రజలు తమ బాధలను, సమస్యలను ప్రత్యక్షంగా మంత్రికి తెలియజేస్తూ పోస్ట్ చేస్తే, ఆయన వెంటనే స్పందించి పరిష్కార మార్గాలను వెతకడం ఇప్పుడు తరచూ కనిపిస్తున్న ఘటనలలో ఒకటిగా మారింది. తాజాగా ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం పరిధిలోని వెల్వడంలో ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానికులు సోమవారం ఫ్లెక్సీలు కట్టి నిరసన తెలిపారు. నాలుగు నెలల క్రితం తారు రోడ్డును తొలగించి గ్రావెల్ పోసి వదిలేశారని స్థానికులు ఆరోపించారు. ఈ సమస్య వల్ల విద్యార్థులు కూలీలు ప్రయాణికులు వాహనదారులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ట్రాఫిక్ రోడ్డుతో సంవత్సరాలుగా అధికారులు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని మంత్రి లోకేష్ ఈ సమస్య పరిష్కరించాలని ఫ్లెక్సీలో పేర్కొన్నార్థు అంటూ ఆ యువకుడు ట్వీట్ చేశారు. స్థానికులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో లోకేష్ అన్న మా ఊరి సమస్యని దయ ఉంచి పరిష్కరించండి. ప్రస్తుతం గ్రామంలో రోడ్డు పరిస్థితి దారుణంగా ఉంది. 10 ఏళ్ల క్రితం వెల్వడం గ్రామంలో కొన్ని సర్వే నంబర్లు నోటిపై చేయకుండా కొన్ని సర్వే నంబర్లు మాత్రమే నోటిపై చేసి రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఇరుకు, ట్రాఫిక్ రోడ్డుతో సంవత్సరాలుగా అధికారులు ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. మళ్లీ 4 నెలల క్రితం తారు రోడ్డు తొలగించి గ్రావెల్ పోసి రోడ్డు పనిని పట్టించుకోకుండా వదిలేశారు. ఈ సమస్య వల్ల స్కూల్ విద్యార్థులకు, కూలీలకు, ప్రయాణికులకు, వాహనదారులకు, అన్ని గ్రామాల ప్రజలు తీవ్ర ఆరోగ్య, ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. ట్వీట్‌పై స్పందించిన



మంత్రి నారా లోకేష్ కావున నోటిపై చేయని సర్వే నంబర్లు నోటిపై చేసి గుంతలమయంగా మారిన రోడ్డును నిర్మాణం చేసి వెల్వడం గ్రామ సమస్యను, ప్రయాణికుల సమస్యను త్వరగా పరిష్కరించగలరని ప్రార్థిస్తున్నామ్ము అన్నారు. ఈ ట్వీట్‌పై స్పందించిన మంత్రి నారా లోకేష్ రోడ్డు బాగాలేకపోవడం వల్ల వెల్వడం గ్రామ ప్రజలకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరుతున్నాను. నాలుగు నెలల క్రితం తారు రోడ్డును తొలగించారు. దాని స్థానంలో కంకర రోడ్డు వేశారు. దీని వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్న విషయం నాకు తెలుసు. స్థానిక లీలితి వసంత కృష్ణ ప్రసాద్ గారితో మాట్లాడతాను. అధికారులతో కూడా మాట్లాడి వీలైనంత త్వరగా రోడ్డును త్వరగా బాగు చేయిస్తాను అన్నారు.

## యూరియా కొరత లేకుండా చూడాలి - మంత్రి తుమ్మల విజ్ఞప్తి



**తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్** ప్రారంభమవుతోందని, వర్షాలు కురుస్తుండటంతో రైతులు పంటల సాగును ప్రారంభించారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అయితే, రైతులు పంటల సాగు చేయాలనుకుంటున్న తరుణంలో యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. యూరియా వంటి ముఖ్యమైన ఎరువుల కొరత వల్ల సాగు దెబ్బతినే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. కేంద్రం నుంచి సరిపడా సరఫరా లేకపోవడమే కారణం ఈ పరిస్థితికి ప్రధాన కారణం కేంద్రం నుంచి తగినంత యూరియా సరఫరా అందకపోవడమేనని తుమ్మల వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎరువుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని రామగుండంలోని ఖనిదిలి నుంచి తెలంగాణకు కేటాయించే కోటాను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రం నుంచి ముందస్తు చర్యలు తీసుకుంటేనే రైతుల అవసరాలను తీర్చగలమని చెప్పారు. తగిన సప్లై చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి రాబోయే మూడు నెలల్లో రాష్ట్రంలో యూరియా డిమాండ్ మరింత పెరిగే అవకాశముందని తుమ్మల పేర్కొన్నారు. అందుకే ముందుగానే తగిన మోతాదులో ఎరువులను సమకూర్చాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన ఎరువుల పంపిణీ నిరాటంకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## మెదక్ జిల్లా నీటిపారుదల బాధ్యతలు స్వీకరించిన రాజేంద్రప్రసాద్



**జిల్లా కలెక్టర్** ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించిన స్.ఇ రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ మెదక్ జిల్లా నీటిపారుదల స్.ఇ(అదనపు) రాజేంద్రప్రసాద్ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా పోలబోకే అందించి అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా నీటిపారుదల డిప్యూటీ స్.ఇ పనిచేస్తున్న తనకు మెదక్ జిల్లా స్.ఇ గా ప్రభుత్వం అదనపు బాధ్యతలు ప్రభుత్వం అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు పాటిస్తూ నీటిపారుదల శాఖ సిబ్బంది సమన్వయంతో నేటిపారుదల సంక్షేమ ప్రగతిపై కృషి చేస్తానని రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదం ..ఫిల్మ్ నగర్ ఎస్ఐ మృతి



**సంగారెడ్డి జిల్లా మరోసారి విషాదంలో** ముంచెత్తింది. చాణక్యపురి కాలనీలో నివాసముండే హైదరాబాదు ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ రాజేశ్వర్ ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. విధులు ముగించుకొని స్వగృహానికి వెళ్లే సమయంలో అర్ధరాత్రి ఆయన వాహనాన్ని ఓ వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ఘటన పోలీసులు, కుటుంబసభ్యులతో పాటు పోలీస్ శాఖను శోకసంద్రంలోకి నెట్టింది. ఘటన వివరాలు ఎస్ఐ రాజేశ్వర్ గత మూడు రోజులుగా హైదరాబాద్‌లోని బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. బుధవారం రాత్రి తన డ్యూటీ పూర్తి చేసుకున్న అనంతరం సంగారెడ్డి జిల్లాలోని చాణక్యపురి కాలనీలో ఉన్న తన నివాసానికి కారులో బయలుదేరారు. ఈ క్రమంలో అర్ధరాత్రి సమయంలో చేర్యాల గేటు వద్దకు చేరుకోగానే, వేగంగా వచ్చిన ఓ లారీ ఆయన కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసమవ్వగా, రాజేశ్వర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే పోలీసులు, అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అయితే తీవ్రంగా గాయపడిన రాజేశ్వర్‌ను ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యంలోనే ఆయన తుదిశ్వాస విడిచారు. ఒక విధేయాధికారి మృతి.. పోలీసు శాఖలో తీవ్ర విషాదం 1990 బ్యాచ్‌కు చెందిన అధికారి అయిన రాజేశ్వర్, వారం రోజుల క్రితమే ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. కొత్త పోస్టింగ్‌లో చేరిన కొద్ది రోజులకే ఆయన మరణించడం తోటి సిబ్బందిని తీవ్రంగా కలచివేసింది. కుటుంబం శోకసంద్రంలోకి ఎస్ఐ రాజేశ్వర్ మృతితో ఆయన కుటుంబం ఆపారమైన విషాదంలో మునిగిపోయింది. మృతుడు రాజేశ్వర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జూనియర్ కాలేజీల్లో 273 పోస్టుల భర్తీ: రేవంత్ రెడ్డి

>>2 ఇంటర్ విద్య మెరుగుదల కోసం అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చ పెడదామని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాల్లో 12వ తరగతి వరకు విద్య పాఠశాలల్లోనే అందుతోందని, అందుకే అక్కడ డ్రాపౌట్లు తక్కువగా ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ క్రమంలో 12వ తరగతి వరకు పాఠశాలలున్న రాష్ట్రాలు, ఇంటర్మీడియట్ వేరుగా ఉన్న రాష్ట్రాల్లో అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. కొత్త పోస్టుల మంజూరు, మౌలిక సదుపాయాల కల్పన తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2023 వరకు ఏర్పాటైన 18 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 273 బోధన, బోధనేతర పోస్టుల మంజూరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఇంటర్ విద్యాశాఖ పంపిన ప్రతిపాదనలకు ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. సీఎం తాజాగా పోస్టుల మంజూరు దస్త్రంపై సంతకం చేశారు. త్వరలో దీనిపై జీవో జారీ కానుంది. ఆ తర్వాత టీజీపీఎస్సీ ద్వారా వాటిని భర్తీ చేస్తారు. రాష్ట్రంలో 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉండగా, వాటిల్లో ఇంటర్నెట్ సౌకర్యం కూడా కల్పించనున్నారు. దానికితోడు డిజిటల్ తరగతుల కోసం ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ వంటి ఆన్‌లైన్ కోచింగ్ కోసం పెద్ద టీవీలు మంజూరుకు సీఎం అంగీకరించినట్లు ఇంటర్ బోర్డు వర్గాలు స్పష్టం చేశాయి.

## తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం వద్ద అగ్నిప్రమాదం

>>2అయితే, ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అగ్నికి ఆహుతైన దుకాణాలు – సమయస్ఫూర్తితో మంటల నియంత్రణ సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై ఘటనా స్థలానికి చేరుకున్నారు. వేగంగా విస్తరిస్తున్న మంటలను అదుపు చేయడానికి వారు తీవ్రంగా శ్రమించారు. అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తి, కృషి వల్లే మంటలు ఆలయానికి వ్యాపించకుండా నిరోధించగలిగారు. సుమారు గంటల పాటు శ్రమించిన తర్వాత మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకురాగలిగారు. ఈ ప్రమాదంలో దుకాణాల్లోని వస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ముఖ్యంగా ఇత్తడి సామాన్లు, బొమ్మలు, పూజా సామాగ్రి, ఇతర గృహోపకరణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అధికారులు జరిపిన ప్రాథమిక విచారణలో, ఒక దుకాణంలో సంభవించిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. వేసవికాలం కావడంతో పొడి వాతావరణం, సులభంగా మండిపోయే వస్తువులు మంటలు వేగంగా వ్యాపించడానికి కారణమయ్యాయి. ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం అపారంగా సంభవించినట్లు తెలుస్తోంది. అయితే, ఎంత మేర ఆస్తి నష్టం వాటిల్లిందనే దానిపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అధికారులు నష్టాన్ని అంచనా వేసే పనిలో ఉన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దేవాలయాల పరిసరాల్లో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది. ే కాదు, ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య బంధాన్ని బలోపేతం చేసే చర్యగా కూడా పరిగణించవచ్చు. భవిష్యత్తుపై ఆశలు ఈ నిధుల విడుదలతో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లలో ఒక నూతన ఉత్సాహం నిండింది. తమ సమస్యలను ప్రభుత్వం ఆలకించి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉందనే నమ్మకం వారిలో కలిగింది. భవిష్యత్తులో కూడా తమకు ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం ఇదే విధంగా సానుకూలంగా పరిష్కరిస్తుందని వారు ఆశిస్తున్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని కూడా పెంపొందిస్తుంది. సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఇది ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుంది.

## సనత్‌నగర్‌లో పేలిన రిఫ్రిజిరేటర్.. తప్పిన ప్రమాదం

>>2బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సంఘటనా స్థలాన్ని సందర్శించి, బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ఫ్రిజ్ పేలుడుకు గల కారణాలపైదర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు నమోదు చేసిన కేసు, దర్యాప్తు ప్రారంభం పోలీసులు కేసు నమోదు చేసి, ఫ్రిజ్ పేలడానికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజ్, లేదా తయారీ లోపం వంటి కోణాల్లో పరిశీలన జరుగుతోంది. ప్రమాద నివారణకు ముందు జాగ్రత్తలు పాత ఫ్రిజ్‌లను వేళకు సర్వీస్ చేయించడం లేదా మార్చడం అవసరం. ఇంట్లో ఎలక్ట్రానిక్ పరికరాలకు విద్యుత్ సరఫరా బలాన్నిచ్చే ముప్పు లేకుండా చూసుకోవాలి. రాత్రి లేదా ఇంట్లో ఎవరూ లేని సమయంలో పరికరాలు ఆఫ్ చేసి ఉంచడం మంచిది. రాజకీయ ప్రతినిధుల స్పందన సంఘటనా స్థలానికి స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు, ప్రభుత్వం నుండి అందుబాటులో ఉన్న సాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు.

## సుష్మితా రాజకీయ ప్రవేశంపై.. మంత్రి సురేఖ కామెంట్స్



**వరంగల్ జిల్లా రాజకీయాలు** ఇటీవల కొండా దంపతుల చర్యలతో కాస్త వేడెక్కాయి. ప్రత్యేకంగా, కాంగ్రెస్ పార్టీలో కొండా సురేఖ, మురళి దంపతుల రాజకీయం మరోసారి ప్రాధాన్యత పొందింది. తాజాగా వారి కుమార్తె కొండా సుష్మితా పటేల్ రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్నారనే వార్తలు, వరంగల్ కాంగ్రెస్ వర్గాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. గత కొంతకాలంగా రాజకీయాలపై ఆసక్తి చూపుతున్న సుష్మితా ఇటీవల తన సోషల్ మీడియాలో పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి అని పేర్కొనడం చర్చకు దారితీసింది. ఇది వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రకంపనలు సృష్టిస్తోంది. కొండా దంపతుల రాజకీయ వారసురాలిగా సుష్మిత ను రంగంలోకి దిగుతోందని ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో కూడా ఆమె పేరు వినిపించింది, పరకాల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రచారం కూడా జరిగింది. రాజకీయ వర్గాల్లో చర్చ మెదలైంది అయితే చివరి నిమిషంలో ఆ సీటును రేవూరికి కేటాయించడంతో ఆమె వెనక్కి తగ్గింది. వరంగల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు చెలరేగుతున్న సమయంలో కొండా సుష్మితా పటేల్ తన ఇన్‌స్టాగ్రామ్ బయోను పరకాల ఆస్పిరెంట్ (పరకాల టికెట్ ఆశిస్తున్నాను) అని అప్‌డేట్ చేయడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మెదలైంది. అనంతరం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే కొండా దంపతులపై కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఇది వరకే వివరణ ఇచ్చిన కొండా మురళీ తాజాగా, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తో భేటీ లిఖిత పూర్వకంగా వివరణ అందజేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తమ కూతురి రాజకీయ ఎంట్రీపై కొండా దంపతులు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తమ కూతురు ఆలోచనను తాము కాదనలేమని అన్నారు.

## ఆంధ్రా స్కూల్ విద్యార్థులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్


**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం** పాఠశాల విద్యారంగంలో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలలకు దూరంగా ఉన్న ప్రాంతాల్లో నివసించే విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు రవాణా ఛార్జీలను చెల్లించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇది రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పెద్ద ఊరటను కలిగించే నిర్ణయం. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు దూరంగా వెళ్లే విద్యార్థులకు ప్రభుత్వం రవాణా ఛార్జీలు చెల్లించనుంది. 2025-26 విద్యా సంవత్సరానికి కేంద్రం రూ. 47.91 కోట్లు మంజూరు చేయగా ఈ డబ్బుల్ని విద్యార్థుల తల్లిదండ్రుల అకౌంట్‌లలో జమ చేస్తారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పాఠశాల విద్యాశాఖ సంస్కరణల్లో భాగంగా పాఠశాలల హేతుబద్ధీకరణ చేసింది. రవాణా ఛార్జీలలో ఈ క్రమంలో కొన్ని ప్రభుత్వ బడులు దూరమయ్యాయి. 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు విద్యాహక్కు చట్టం ప్రకారం స్కూల్ ఒక నిర్ణీత దూరంలో ఉండాలి. ఒకవేళ ప్రభుత్వ బడి దూరంగా ఉంటే కనుక విద్యార్థులు వెళ్లేందుకు, వచ్చేందుకు అవసరమయ్యే రవాణా ఛార్జీలను ప్రభుత్వం చెల్లించాలి. అయితే స్కూల్ విద్యార్థులకు అందించే ఈ రవాణా ఛార్జీలలో కేంద్రం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం కలిపి ఇస్తారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థులకు అందజేసే ఈ రవాణా ఛార్జీలను తల్లిదండ్రుల బ్యాంకు అకౌంట్‌లలో జమ చేయాలని భావిస్తున్నామని చెప్పారు సమగ్ర శిక్షాభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు. ఈ డబ్బుల్ని విడతల వారీగా అందజేస్తారు. ఏపీ విద్యాశాఖ ఈ విద్యా సంవత్సరంలో కొన్ని కీలక సంస్కరణలు తీసుకొచ్చింది. 9 రకాల స్కూళ్లను తీసుకొచ్చింది. విద్యార్థులకు రవాణా ఛార్జీలు చెల్లించనుంది రాష్ట్రంలో మొత్తం 9వేల600 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయగా ఈ క్రమంలో దగ్గరలో ఉన్న మూడు, నాలుగు, ఐదు తరగతుల్ని ఆదర్శప్రాథమిక పాఠశాలలుగా మార్చింది ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో ప్రభుత్వం, ఈ ప్రాథమికోన్నత బడుల స్థాయిని తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 6, 7, 8 తరగతుల విద్యార్థులు దగ్గరలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లాల్సి వచ్చింది. ఏపీ ప్రభుత్వ రాష్ట్రంలో మొత్తం 79,860 మంది విద్యార్థులకు రవాణా ఛార్జీలు చెల్లించనుంది.



ఒకటో తరగతి నుంచి 5 తరగతి వరకు ప్రాథమిక పాఠశాల ఆవాసానికి కిలోమీటరు కంటే ఎక్కువ దూరం ఉన్నా 6, 7, 8 తరగతుల పాఠశాలలు 3 కిలోమీటర్ల దూరం కంటే ఎక్కువ ఉన్నా ఒక్కో విద్యార్థికి నెలకు రూ. 600 చొప్పున రవాణా ఛార్జీలు చెల్లిస్తారు. ప్రభుత్వం చెల్లిస్తున్న రవాణా ఛార్జీలు గతంలో విద్యా సంవత్సరం చివరలో ఒకేసారి రూ. 6 వేలు ఇచ్చేవారు. కానీ ఈసారి మూడు నెలలకోసారి ఇస్తే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉపయోగపడుతుంది. ప్రభుత్వ స్కూళ్లు దూరంగా ఉన్న చోట పిల్లలు ఆటోల్లో బడులకు వెళ్తున్నారు. తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలపై దింపినా పెట్రోల్ ఖర్చు అవుతుంద్ది అన్నారు అధికారులు. నెల్లూరు జిల్లాలో ప్రభుత్వం చెల్లిస్తున్న రవాణా ఛార్జీలు పొందే విద్యార్థుల సంఖ్య (12951) ఎక్కువగా ఉంది. అత్యల్పంగా గుంటూరు జిల్లాలో 437మంది ఉన్నారు. ప్రభుత్వ బడుల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరగడానికి మొత్తానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యకు తోడ్పడే కీలక చర్యగా నిలుస్తుంది. ప్రభుత్వ బడుల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరగడానికి, పిల్లల విద్య పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం పెరగడానికి ఇది ఒక కొత్త దారిగా మారనుంది. రాష్ట్రం విద్యా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలంటే ఇలాంటి హేతుబద్ధమైన చర్యలు అవసరం. విద్యను అందరికీ సులభంగా అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం అభినందనీయంగా మారింది.


## కుప్పంలో చంద్రబాబు చేతుల మీదుగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజారోగ్యంలో** నూతన అధ్యాయం మొదలైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను ఆధునీకరణ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ కేంద్రం రాష్ట్ర ప్రజలకు అత్యాధునిక ఆరోగ్య సేవలను అందించేందుకు మార్గదర్శిగా నిలవనుంది. కుప్పం నుంచి ఆరోగ్య డిజిటలైజేషన్‌కు శ్రీకారం తన స్వంత నియోజకవర్గమైన కుప్పం లో సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రారంభించారు. ప్రముఖ సంస్థ టాటా సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం, ప్రజల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచి, వైద్య సేవలను మరింత సులభతరం చేయనుంది. ప్రాథమిక, గ్రామీణ స్థాయిలో అనుసంధానం ఈ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పం ఏరియా ఆస్పత్రితో పాటు 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 92 గ్రామ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించారు. దీనివల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. సకాలంలో వ్యాధి నిర్ధారణ, స్పెషలిస్ట్ వైద్యుల అపాయింట్‌మెంట్‌లు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి సేవలను ఈ కేంద్రం అందిస్తుంది. పూర్తిగా డిజిటల్ ఆరోగ్య డేటా నిర్వహణ ప్రతి పౌరుడి ఆరోగ్య సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచబడుతుంది. అలాగే అవసరమైన సందర్భాల్లో రోగులకు వర్చువల్ విధానంలోనే వైద్య నిపుణులతో మాట్లాడించి చికిత్స అందించే సౌకర్యం కూడా ఉంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలను, ప్రైవేటు ఆస్పత్రులను కూడా ఈ నెర్వ్ సెంటర్ ద్వారా అనుసంధానించుకునే అవకాశం కల్పించారు. స్క్రీనింగ్ టెస్టుల నుంచి చికిత్స అనంతర ఫాలోఅప్‌ల వరకు అన్ని సేవలు ఒకేచోట లభిస్తాయి. విస్తరణ లక్ష్యాలు – రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ వైద్యం ప్రస్తుతం కుప్పంలో ప్రారంభమైన ఈ సేవలను, రెండో దశలో చిత్తూరు జిల్లా అంతటికీ, మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంతో ప్రజారోగ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.



## పద్మ అవార్డుల దరఖాస్తులకు కేంద్రం ఆహ్వానం ఈ నెల 31 వరకు గడువు


**భారత ప్రభుత్వం ప్రతీ సంవత్సరంలా** 2026 సంవత్సరానికి గానూ పద్మ అవార్డు ల నామినేషన్లను ప్రారంభించింది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మార్చి 15 నుంచి ఆహ్వానం తెలియజేయగా, జులై 31 నాటికి ఆ ప్రక్రియ ముగియనుంది. ఈ పురస్కారాల కోసం నామినేషన్లు లేదా సిఫార్సులు అధికారిక రాష్ట్రీయ పురస్కార పోర్టల్ ద్వారా పంపవచ్చు. పద్మ అవార్డులలో ఏమి ఉంటాయి? పద్మ అవార్డులు మూడు కేటగిరీలుగా ఉన్నట్లు మనకు తెలుసు. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ అవార్డులు దేశంలో ఇచ్చే అత్యున్నత పౌర పురస్కారాలు. అత్యంత ప్రతిషాత్మకమైన ఈ అవార్డులను కేంద్ర ప్రభుత్వం 1954 నుంచి ఇవ్వడం ప్రారంభించింది. ఈ పురస్కారాలను ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారు. అర్హతలు – ఎవరు దరఖాస్తు చేయవచ్చు? ఈ అవార్డులు వృత్తి, కులం, మతం, ప్రాంతం, లింగం వంటి భేదాలకు అతీతంగా అందరికీ వర్తిస్తాయి. కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ఇంజినీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పరిశ్రమలు వంటి వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి వారికి ఈ అవార్డులు ఇస్తారు. వృత్తి, హోదా, లింగం, జాతి వంటి విభేదాలు లేకుండా ప్రతి వ్యక్తి ఈ అవార్డులకు అర్హులే. కానీ, డాక్టర్లు, శాస్త్రవేత్తలు మినహా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేవారు ఈ పద్మ అవార్డులకు అర్హులు కారు. ఎలా దరఖాస్తు చేయాలి? నామినేషన్ లేదా సిఫార్సు చేసేప్పుడు నామినేషన్ లేదా సిఫార్సులో సంబంధిత వ్యక్తి పూర్తి వివరాలు ఉండాలి. అది కూడా పురస్కార్ పోర్టల్ లో పేర్కొన్న ఫార్మాట్ లో ఉండాలి. అవార్డుకు ప్రతిపాదిస్తున్న వ్యక్తి చేసిన విశిష్టమైన సేవ లేదా కృషిని స్పష్టంగా తెలియజేయాలి. అది కూడా గరిష్ఠంగా 800 పదాల్లో వివరణ ఉండాలి. అలాగే సెల్ఫ్ నామినేషన్ కూడా చేసుకోవచ్చు. అలాగే మహిళలు, సామాజికంగా బలహీన వర్గాలు, దివ్యాంగులు,




సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్న వారి ప్రతిభను గుర్తించేందుకు చొరవ చూపాలని ప్రభుత్వం పేర్కొంది. ఇది పూర్తిగా ఆన్‌లైన్ ప్రాసెస్ అనే పోర్టల్ ద్వారా దీనికి అప్లై చేయవచ్చు. అలాగే, పూర్తి నిబంధనలు మరియు అవార్డు వివరాలకు అనే లింక్ ఉపయోగించవచ్చు. 2026 సంవత్సరానికి గాను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ పురస్కారాల కోసం ప్రతిపాదనలు మరియు నామినేషన్లను ఈ నెల 31వ తేదీ వరకు సమర్పించవచ్చు. సామాజిక సేవ, కళలు, సైన్స్, స్పల్ సర్వీస్, వైద్యం, సాహిత్యం వంటి రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తులను ఈ అవార్డులకు సిఫార్సు చేయవచ్చు.

## రాంచందర్ రావుకు కవిత కీలక సలహాలు


తెలంగాణ బీజేపీని బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం, ఒత్తిడికి గురిచేస్తూ, తన పోరాటాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఇవాళ హైదరాబాద్‌లో తన నివాసంలో మీడియాతో మాట్లాడిన ఆమె, జూలై 17న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టబోయే రైల్ రోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమంలో కొత్త దశకు అడుగుపెడుతున్నట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు కేంద్రం అమలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బిల్లు అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండగా, కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అంశంపై ఇప్పటికే తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు రాంచందర్ రావుకు లేఖ రాసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీల్లేదని ఆయన చొరవ తీసుకొని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం సాధించాలని సూచించారు. ప్రధాన మంత్రి వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికీ స్పందించలేదని ఆమె విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీల్లేదని కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలు బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని కవిత విమర్శించారు.



మల్లిఖార్జున్ ఖర్గే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా బీజేపీపైనా ఒత్తిడి తేవాలని సూచించారు. ఈ మేరకు తాను ఖర్గేకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. కులగణన వివరాలు బయట పెట్టాలని తాము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని కానీ ప్రభుత్వ పెద్దలు మాత్రం పాత లెక్కలే చెబుతున్నారని కవిత ఆరోపించారు. కులగణన వివరాలు గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తోందని కవిత ఆరోపించారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని గుర్తు చేశారు. ఇకనైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపేందుకు గట్టిగా కొట్లాడాలని కవిత సూచించారు. ఇక రైల్ రోకో కార్యక్రమానికి బీఆర్ఎస్ మద్దతు ఉంటుందా అని మీడియా అడిగిన ప్రశ్నకు తనది బీఆర్ఎస్ పార్టీనేనని, రైల్ రోకోకు బీఆర్ఎస్ సపోర్ట్ ఉంటుందని చెప్పారు. అనంతరం రైల్ రోకో పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు.

## అరెస్ట్ కు నేను భయపడను ప్రభుత్వానికి సవాల్ చేసిన పేర్ని నాని

కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఇటీవల జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) తనపై జరుగుతున్న అరెస్ట్ ప్రచారంపై తీవ్ర స్థాయిలో స్పందించారు. గత కొన్ని రోజులుగా తన అరెస్ట్ గురించి వార్తలు వస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదని, అలాంటప్పుడు అరెస్ట్ ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. తాను ఎక్కడికీ పారిపోనని, ఎప్పటికీ ప్రజల మధ్యలోనే ఉంటానని స్పష్టంగా చెప్పారు. దమ్ముంటే అరెస్ట్ చేయండి.. నేను సిద్ధంగా ఉన్నాను – పేర్ని నాని ధీటుగా గురువారం మచిలీపట్నం లో పార్టీ కార్యకర్తలతో సమావేశమైన అనంతరం పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా నన్ను అరెస్ట్ చేస్తారని కొన్ని మీడియా సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. నేను పారిపోతాననేఉద్దేశంతో ఇలాంటి వార్తలు సృష్టిస్తున్నారు. కానీ నేను ఎక్కడికీ వెళ్లను, ఇక్కడే ఉంటాను" అని ఆయన తేల్చిచెప్పారు. ఇది కేవలం పచ్చ మీడియా చేస్తున్న విష ప్రచారమని, వారి సునకానందం కోసమే ఇలాంటి రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. నకిలీ ఇళ్ల పట్టాల ఆరోపణలు – కక్ష సాధింపు రాజకీయమే ఒకవేళ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేసినా, తాను చట్టపరంగా, న్యాయపరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ధీమా వ్యక్తం చేశారు. న్యాయస్థానాల్లో పోరాడి, బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ వైఎస్ జగన్ జెండాను మోస్తానని అన్నారు. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో తనపై వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, బందరులో ఇచ్చిన ప్రతి పట్టా రికార్డులు ప్రభుత్వ వెబ్‌పోర్టల్‌తో పాటు అన్ని సంబంధిత కార్యాలయాల్లో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. కొల్లు రవీంద్రపై తీవ్ర విమర్శలు – ఇంతకంటే శాడిజం ఏంటి? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, ప్రజల దృష్టిని మరల్చేందుకే (డైవర్షన్ పాలిటిక్స్) తన అరెస్ట్ అంశాన్ని తెరపైకి తెచ్చారని పేర్ని నాని ఆరోపించారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్రపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ పనులు జరుగుతుంటే



రాని ఆనందం, నన్ను అరెస్ట్ చేస్తే మంత్రి కొల్లు రవీంద్ర కళ్లలో కనిపిస్తుందట. ఇంతకంటే శాడిజం ఉంటుందా?" అని నాని ప్రశ్నించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు అరెస్ట్ ప్రచారం – కూటమిపై ధ్వజం ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజల్లో విఫలతలు బయటపడుతున్న సమయంలో, దృష్టిని మళ్లించేందుకు (డైవర్షన్ పాలిటిక్స్) తానేనూ టార్గెట్ చేస్తూ అరెస్ట్ కథనాలు తెరపైకి తెస్తున్నారని ఆయన ఆరోపించారు.

## అంగన్వాడీ హెల్పర్లకు శుభవార్త

తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ హెల్పర్లకు శుభవార్త అందించింది. ఇప్పటికే ఉద్యోగ భద్రత, పదోన్నతుల కోసం పోరాడుతున్న హెల్పర్లకు ఇకపై మరింత అవకాశాలు లభించనున్నాయి. హెల్పర్ల నుంచి అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ పొందేందుకు ఉన్న గరిష వయసును 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయానికి సంబంధించి మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఫైల్‌పై సంతకం చేశారు. త్వరలో దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లకు నేరుగా లాభం ఈ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 45 నుండి 50 ఏళ్ల వయస్సు మధ్య ఉన్న 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లకు నేరుగా లాభం చేకూరనుంది. ఇప్పటివరకు వయస్సు కారణంగా పదోన్నతికి అర్హత కోల్పోతున్న వర్గానికి ఇది ఊరట కలిగించే అంశం.

# నేడు అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం

**ప్రపంచవ్యాప్తంగా** ప్లాస్టిక్ కాలుష్యం భయంకరమైన స్థాయిలో పెరుగుతున్న వేళ, ప్రతి సంవత్సరం జూలై 3న అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక దినోత్సవం యూరప్‌లో ఒక స్థానిక చొరవగా ప్రారంభమై, నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ఈ ఉద్యమం 2008-09లో జీరో వేస్ట్ యూరప్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. తర్వాత ఇది బ్రేక్ ఫ్రీ ఫ్రమ్ ప్లాస్టిక్ అనే అంతర్జాతీయ ఉద్యమంగా మారిం ది. దాని ప్రారంభం నుండి, ఈ ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. వివిధ దేశాలు ఇప్పుడు అవగాహన ప్రచారాలు, శుభ్రపరిచే డ్రైవ్‌లు, విద్యా కార్యక్రమాల ద్వారా ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకం పై కఠినమైన నిబంధనలను అమలు చేయడానికి విధాన రూపకర్తలను కూడా ఇది ప్రేరేపించింది. కాలక్రమేణా, ఈ ఒక రోజు ప్రచారం ప్లాస్టిక్ రహిత భవి ష్యత్తు కోసం వాదించే చాలా పెద్ద పర్యావరణ ఉద్యమంలో భాగంగా మారింది. ప్లాస్టిక్ బ్యాగుల సమస్య సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులు మన జీవితాల్లో విస్తృతంగా ప్రవేశించినప్పటికీ, ఇవి పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తున్నాయి. ఇవి మట్టిలో కలవడానికి వందల సంవత్సరాలు పడతాయి. సముద్రాల్లోకి చేరిన ప్లాస్టిక్ జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తోంది. జంతువులు తప్పుగా తినడం వల్ల మరణిస్తున్నాయి. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం 2025 థీమ్ ఇంకా అధికారికంగా ప్రకటించబడ లేదు. దీని ప్రధాన సందేశం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులు లేని ప్రపం చాన్ని ప్రోత్సహించడం. ఈ దినోత్సవం వ్యక్తులు, సంఘాలు ప్లాస్టిక్ బ్యాగ్ వాడకాన్ని తగ్గించడానికి ప్రేరేపించేటప్పుడు పునర్వినియోగ ప్రత్యా మ్నాయాలకు మారడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ప్లాస్టిక్ బ్యాగ్ లను ఎందుకు నివారించాలి? పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్లాస్టిక్ సంచులను నివారించడం చాలా ముఖ్యం. ఎందుకో ఇక్కడ ఉంది: దీర్ఘకాలిక కాలుష్యం: ప్లాస్టిక్ సంచులు విచ్ఛిన్నం కావడానికి 400 నుండి 1,000 సంవత్సరాలు పడుతుంది. అయినప్పటికీ, అవి సూక్ష్మ ప్లాస్టిక్‌లుగా మాత్రమే క్షీణిస్తాయి, ఇవి నేల, నీటిని కలుషితం చేస్తూనే ఉంటాయి. జంతువులకు ముప్పు: ప్లాస్టిక్ సంచులు ప్రత్యేకించి సముద్ర జీవులకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తున్నాయి. చేపలు, తాబేళ్లు , పక్షులు ఇతర జంతువులు వీటిని పొరపాటుగా తినేస్తాయి. వీటి జీర్ణ వ్యవస్థలు మూసుకుపోయి, ఆహారం జీర్ణం కాక, తీరా అవి ఆకలితో అలసి పోయి మరణిస్తాయి. ఇది భూజల జీవ వ్యవస్థలో ఒక అసంతులనాన్ని తీసుకొస్తుంది. సముద్ర కాలుష్యం: ప్రతి సంవత్సరం లక్షలాది ప్లాస్టిక్ సం చులు మహాసముద్రాలలోకి చేరి, భారీ చెత్త ప్రదేశాలలో భాగంగా ఏర్పడతాయి. అవి మైక్రోప్లాస్టిక్ లుగా విచ్ఛిన్న మవుతాయి, ఇవి సముద్ర పర్యా వరణ వ్యవస్థలను, ఆహార గొలుసులను కలుషితం చేస్తాయి. ఆరోగ్య ప్రమాదాలు: ప్లాస్టిక్‌ను కాల్చినప్పుడు విషపూరిత వాయువులు విడుదలవుతాయి. వీటిలో డయాక్సిన్, ఫ్యూరాన్ వంటి రసాయనాలు ఉంటాయి, ఇవి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, గర్భధారణ సమస్యలు, హార్మోన్ల అసమతుల్య తలకు కారణమవు తాయి. నిర్ది ష్టంగా పార వేయకపోతే ఇవి మానవుల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్ర భావితం చేస్తాయి. డ్రైనేజీ మూ సు కుపోవడం: ప్లా స్టిక్ సంచు లు పక్కాగా పారవేయక పోతే డ్రైనేజీ వ్యవస్థలో ఇరుక్కు పోతాయి. ము ఖ్యంగా వర్షాకాలంలో ఇవి నీటి ప్రవాహాన్ని అడ్డుకొని నగ రాలలో వరదలు రావడానికి దారి తీస్తాయి. ఇది వందలాది కుటుం బాలకు ఆస్తి నష్టం కలిగిస్తుంది. వన రుల వృథా : ప్లాస్టిక్ సంచుల తయారీకి పెట్రోలియం వంటి శిలాజ ఇరనాలు వినియోగించబడుతు న్నాయి. ఇది వాతావరణ మార్పు లకు ప్రధాన కారణమైన గ్రీన్ హౌస్ వా యువుల ఉద్గారానికి తోడ్పడుతోంది. అంటే, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిం చడం వాతావరణ సమస్యలపై ప్రభావం చూపగ లదు. పరిష్కారం మన చేతిలోనే ఉంది ప్లాస్టిక్ సంచులను తిరస్కరించడం మరియు స్థిరమైన ప్రత్యా మ్నా యాలను ఎంచుకోవడం ద్వారా, మనం కాలుష్యాన్ని తగ్గిస్తాము మరియు జంతు ప్రాణాలను కాపాడుతాము. ప్లాస్టిక్ సంచులను తిరస్కరించి, పునర్వినియోగ పద్ధతులు, జ్యూట్, గుడ్డ సంచులు, కాగిత సంచులు వాడటం ద్వారా మనం పర్యావర ణాన్ని , మన ఆరోగ్యాన్ని, జీవవైవిధ్యాన్ని రక్షించగలము. ఇది ఒక్క వ్యక్తే కాదు ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి.ప్రకృతిని ప్రేమించాలి అంటే, ప్లాస్టిక్‌ను తిరస్కరించాల్సిందే!



ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం

# దక్షిణ చైనా సముద్రంపై క్వాడ్ తీవ్ర ఆందోళన

**దక్షిణ చైనా** సముద్రంలో జరుగుతున్న పరిణామాలు క్వాడ్ దేశాలకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నాయని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. వాషింగ్టన్ లో జరిగిన క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో ఈ అంశంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఆసియాపసిఫిక్ ప్రాంతంలో భౌగోళికంగా, వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాంతాల్లో దక్షిణ చైనా సముద్రం ఒకటి. ఇక్కడ చైనా ఆక్రమణలు చేయడం సహా ఇతర దేశాల నావికా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తోంది. క్వాడ్ దేశాల ఉమ్మడి స్థైర్యం దీంతో చైనా చర్యలపై భారత్ సహా క్వాడ్ దేశాలు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశాయి. అమెరికా, భారత్,ఆస్ట్రేలియా, జపాన్ సభ్యు లుగా ఉన్న క్వాడ్, ఈ సముద్ర మార్గాన్ని శాంతియుతంగా ఉంచేందుకు పరస్పరం కట్టుబడి ఉందని జైశంకర్ స్పష్టం చేశారు. దక్షిణ చైనా సముద్రం అంశం మాకు అత్యంత కీలకం. ఇది అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యం గల సముద్ర మార్గం. ఇక్కడ వివాదాలు తలెత్తకుండా ఉండాలని క్వాడ్ సభ్యుల అభిప్రాయం ఇండోపసిఫిక్‌లో శాంతికి క్వాడ్ కృషి ఈ సమావేశంలో ఇండోపసిఫిక్ ప్రాంతంలోని వ్యూహాత్మక, ఆర్థిక అంశాలపై, భాగస్వామ్య దేశాలతో కలసి శాంతి, భద్రత, అభివృద్ధిని ఎలా ప్రోత్సహించాలన్న దానిపై చర్చించామని జైశంకర్ తెలిపారు. ఫిన్‌టెక్, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో భాగస్వామ్యాన్ని విస్తరించాలన్న ఆలోచనతో ఉన్నట్లు వెల్లడించారు. ప్రాంతంలోని అన్ని దేశాలు స్వేచ్ఛగా ఉండేలా చూడాలన్నదే క్వాడ్ సంకల్పమని చెప్పారు. సముద్రంలో ప్రమాదకర పరిస్థితులపై ఆగ్రహం దక్షిణ చైనా సముద్రంలో చైనా 9డాష్ లైన్ విధానాన్ని అమలు చేయడం, వివాదాస్పద దీవులను మిలిటరైజ్ చేయడం భారత్, క్వాడ్ దేశాలకు ఆందోళన కలిగిస్తోంది. చైనా చర్యలను యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఉల్లంఘనగా భారత్ భావిస్తోంది. ఈ క్రమంలో క్వాడ్ సమావేశం అనంతరం సభ్య దేశాలు ఉమ్మడి ప్రకటనను విడుదల చేశాయి. దక్షిణ, తూర్పు చైనా సముద్రాల్లో జరుగుతున్న ఆక్రమణలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ప్రస్తుత స్థితిని మార్చే చైనా ఏకపక్ష చర్యలపై మండిపడ్డాయి. నేవీ, విమానాల స్వేచ్ఛకు అడ్డుపడటం, కోస్ట్ గార్డ్ నౌకలు, సైనిక విమానాల ద్వారా ప్రమాదకర పరిస్థితులను సృష్టించడంపై తీవ్రమైన నిరసనను వ్యక్తం చేశాయి. ఇవన్నీ శాంతి, భద్రతకు ముప్పుగా మారుతున్నాయని చెప్పాయి. ఇండోపసిఫిక్‌లో శాంతి కోసం క్వాడ్ వ్యూహం యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ప్రకారమే క్వాడ్ దేశాలు నేవీ స్వేచ్ఛ, నిర్బంధ రహిత వాణిజ్యం వంటి అం శాలను పూర్తిగా సమర్థిస్తున్నట్లు ప్రకటించాయి. వివాదాస్పద ద్వీపాల మిలి టరైజేషన్ పట్ల కూడా క్వాడ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. భారత్ తన ఆర్థిక అభివృద్ధి, వ్యాపార మార్గాలు, పెరుగుతున్న నౌకా రవాణా, సముద్ర భద్రత పరిరక్షణ కోణంలో దక్షిణ చైనా సముద్రాన్ని అత్యంత కీలకంగా భావిస్తోంది. ఈ సముద్ర మార్గంలో భారత్‌కు చెందిన వాణిజ్య నౌకల రాకపోకలు అత్యధికంగా ఉంటాయి. ఇది ఇండోపసిఫిక్ వ్యూహంలో భాగంగా మాలాక్కా స్ట్రెయిట్ ద్వారా చైనా, ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాలతో భారత్ నిర్వహించే వాణిజ్యంలో ఇది అత్యంత కీలకమైన మార్గం. భారత్‌కు దక్షిణ చైనా సముద్రం ఎందుకు కీలకం? భారత వాణిజ్య నౌకా రవాణాలో ఈ మార్గం కీలకం మాలాక్కా స్ట్రెయిట్ ద్వారా చైనా, ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాలతో వాణిజ్య సంబంధాలు, భద్రత, చైనా ఏకపక్ష చర్యలను ఖండన, దక్షిణ, తూర్పు చైనా సముద్రాల్లో స్వేచ్ఛా రవాణాకు మద్దతు, విమానాలు, నౌకల కదలికలను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించటం, శాంతిని భంగం చేసే చర్యలకు వ్యతిరేకంగా ఉమ్మడి ఆందోళన.

# ట్రంప్ కీలక నిర్ణయంతో తగ్గిన బంగారం ధరలు

ఈ ఏడాది ప్రారంభం నుండి బంగారం ధర ఎవరూ ఊహించలేని విధంగా పెరుగుతూనే ఉంది. ప్రపంచ దేశాల మధ్య యుద్ధ పరిస్థితి, దాని ఫలితంగా ఏర్పడిన అంతర్జాతీయ ఉద్రిక్తతలు బంగారం ధరను తాకాయి. దీని వల్ల బంగారం ధర ఆటుపోట్లను ఎదుర్కొంది. తాజాగా అమెరికా, వియత్నాం మధ్య కుదిరిన కొత్త వాణిజ్య ఒప్పందం అంతర్జాతీయ మార్కెట్లలో ఉద్రిక్తతను తగ్గించింది. ఫలితంగా, సురక్షితమైన పెట్టుబడిగా పరిగణించబడే బంగారం నుంచి పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరిం చుకుంటున్నారు. దీంతో బంగారం ధర తగ్గింది. బంగారం ధర 0.3 తగ్గి ఔన్సుకు 3,345.57 డాలర్లకి చేరుకుంది. గోల్డ్ మార్కెట్లో విక్రయించబడిన బంగారం ఫ్యూచర్ల ధర 0.1 తగ్గి 3,356.60 డాలర్లకు చేరుకుంది.అమెరికా వియత్నాం మధ్య తాజాగా వాణిజ్య ఒప్పందం అమెరికా డీల్ తో వాణిజ్య ఉద్రిక్తతలు తక్కువ కావడంతో బంగారం ధరలు గురువారం స్వల్పంగా పడిపోయాయి. అమెరికావియత్నాం మధ్య తాజాగా వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇది గ్లోబల్ మార్కెట్లలో సానుకూల వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఇన్వెస్టర్లు ఇతర అంశాల వైపు మొగ్గు చూపారు. దాంతో సురక్షిత ఆశ్రయం అయిన బంగారం కాస్త తగ్గుముఖం పట్టింది. ప్రపంచ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర 0.3 తగ్గి ఔన్సుకు 3,345.57 డాలర్లకి చేరింది. ఈ ఒప్పందంలో భాగంగా, అమెరికా వియత్నాం దిగుమతులపై విధించే టారిఫ్‌ను 20 కి తగ్గించనుంది.వియత్నాం వస్తువులపై సుంకాలను 20



తగ్గించడానికి అమెరికా ఇప్పుడు అంగీకరించింది. మూడవ దేశాల ద్వారా వియత్నాం ద్వారా అమెరికాకు వచ్చే వస్తువులపై 40 సుంకం విధించనున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. వియత్నాం "సున్నా శాతం సుంకం అయితే, వియత్నాం "సున్నా శాతం సుంకం రేటుతో అమెరికా నుండి వస్తువులను దిగుమతి చేసుకోగలదని ఆయన అన్నారు. మార్కెట్లు తీవ్రమైన వాణిజ్య వేడిని ఊహించగా.. ఈ ఒప్పందం స్వల్ప ఉపశమనం ఇచ్చింది. వాణిజ్య ఒప్పందంతో వృద్ధి ఆసక్తులు పెరిగి, పెట్టుబడిదారులు మళ్లీ స్టాక్ మార్కెట్ల వైపు దృష్టి సారించారు. అయితే పెట్టుబడిదారులు దృష్టి అంతా గురువారం రాత్రి విడుదలయ్యే అమెరికా ఉద్యోగ గణాంకాలపైనే ఉన్నాయి. జూన్‌లో 1.10 లక్షల కొత్త ఉద్యోగాలు వచ్చి ఉంటాయని అంచనా. మే నెలలో 1.39 లక్షలు వచ్చాయి. జాబ్స్ గణాంకాలు నిరాశపరిస్తే, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలు పెరుగుతాయి. వెండి ధర 0.6 తగ్గి 36.36కి చేరిందిఎందుకంటే వడ్డీ రేట్లు తక్కువగా ఉంటే, వడ్డీ లేని బంగారానికి డిమాండ్ పెరుగుతుంది.

# మహబూబాబాద్ జిల్లాలో విషాదం

**మహబూబాబాద్** జిల్లా గార్ల మండలం ముల్కనూరులో చోటుచేసుకున్న ఓ విషాద ఘటన స్థానికులను షాక్‌కు గురిచేసింది.ఒకవైపు కట్టుకున్న భర్త అనుమానం, మరోవైపు ప్రేమిస్తున్నానంటూ యువకుడి వేధింపులు. ఓ వివాహిత జీవితాన్ని ఛిద్రం చేశాయి. ఇద్దరి మధ్య నలిగిపోయి, మనోవేదనకు గురై కఠిన నిర్ణయం తీసుకుంది. వారి టార్చర్ తట్టుకోలేకఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలుకు చెందిన శైలజకు ఎనిమిదేళ్ల క్రితం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముల్కనూరుకు చెందిన ఏదుల సతీశ్‌కుమార్‌తో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్నాళ్ల కిందట, శైలజతోపాటు చదువు కున్న ఆర్మీ ఉద్యోగి కె.శ్రీరామ్ పిండిప్రోలులో ఆమెకు తారసపడ్డాడు. అప్పటి నుంచి శ్రీరామ్ ఆమెను ప్రేమిస్తున్నాను అంటూ వేధించడం మొదలుపెట్టాడు. పిల్లలను వదిలి తన వద్దకు రావాలని ఒత్తిడి చేశాడు. రెండు వైపుల నుంచి ఎదురైన ఈ వేధింపులతో ఈ విషయంపై గతంలో పిండిప్రోలులో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి శ్రీరామ్‌ను పంచాయతీ హెచ్చరించారు. అయి నప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. శ్రీరామ్ వేధింపుల కా రణంగా భర్త సతీశ్ కు మార్ శైలజపై అను మానం పెంచు కు న్నా డు. శారీరకంగా, మాన సికంగా ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. రెండువైపుల నుంచి ఎదురైన ఈ వేధింపులతో శైలజ తీవ్ర మనో వేదనకు గురైంది.

# జమ్మూకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ !

**జమ్మూ కశ్మీర్** భద్రతా బలగాల కాల్పుల్లో జైష్ ఎము హమ్మద్ సంస్థకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు హతమైనట్లు సమాచారం. వీరిలో ఇద్దరు స్థానికులు కాగా, ఒకరు విదేశీకు చెందినవాడిగా అనుమానం). వీరి వద్ద నుంచి ఆయుధాలు, గ్రెనేడ్లు, మరియు పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.ఎన్కౌంటర్‌లో పాల్గొన్న బలగాలుఈ ఆపరేషన్‌లో ఇండియన్ ఆర్మీ, దిళిశిసీ (కేంద్ర రిజర్వ్ పోలీసు బలగాలు), జమ్మూ కశ్మీర్ పోలీసులు కలిసి భాగస్వా ములయ్యారు. వారు ప్రత్యక్ష సమాచారం ఆధారంగా ప్రత్యేక చర్యలు చేపట్టి ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతుంది ఉగ్రవాదుల మిగతా సహచరులు ఎక్కడైనా దాగి ఉండవచ్చని భావిస్తూ సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. స్థానికులకు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. సెక్యూరిటీ అలర్ట్ – హై టెన్షన్ఈ ఘటనతో సమీప ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించడంతో పాటు, విద్యా సంస్థలు, పబ్లిక్ గదులు తాత్కాలికంగా మూసివేశారు.



# మరోసారి మైక్రోసాఫ్ట్‌లో భారీ లేఆఫ్స్

**2025 సంవత్సరం** మైక్రోసాఫ్ట్ ఉద్యోగులకు కష్టకాలం అనే చెప్పవచ్చు. ఏకంగా ఈ ఏడా దిలో ఇది రెండోసారి పెద్ద స్థాయిలో లేఆఫ్‌కి పాల్పడింది కంపెనీ. మే నెలలోనే దాదాపు 6,0 00 మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలు కోల్పో యారు. ఆ వెంటనే జూన్‌లో మరో 300 మంది కిపైగా ఉద్యోగాలు పోయాయి. ఇప్పుడు జూలై వచ్చేసరికి మళ్లీ పెద్ద ఎత్తున సుమారు 9,000 మందిని బయటకు పంపునట్లు సమాచారం. మొత్తం కంపెనీ ఉద్యోగులలో దాదాపు 4 శాతం మందిని ఈసారి టార్గెట్ చేసినట్టు తెలుస్తోంది. టెక్నాలజీ, మార్కెటింగ్ విభాగాల్లో ఈ ప్రభావం బాగా కనిపిస్తోంది. సేల్స్, మార్కెటింగ్, గేమింగ్ రంగాలపై భారీ ప్రభావం మైక్రోసాఫ్ట్ తాజా 4 ఉద్యోగుల తొలగింపులు ప్రధానంగా సేల్స్, మా ర్కెటింగ్, గేమింగ్ (ఎక్స్‌బాక్స్, కింగ్, జెని మ్యాక్స్, టర్న్ 10) విభాగాలను తీవ్రంగా ప్రభా వితం చేస్తున్నాయి. ఎక్స్‌బాక్స్ గ్రూపులో ము ఖ్యంగా భారీ కోతలు జరిగాయి. ఉదాహరణకు టర్న్ 10 స్టూడియోలో సగానికి పైగా ఉద్యో గులు కోల్పోయారు, అలాగే కింగ్ డివిజన్‌లో 10 ఉద్యోగాలు తొలగించబడ్డాయి. ప్రముఖ గే మ్ ప్రాజెక్టులు అయిన పెర్ఫెక్ట్ డార్క్, ఎవర్ విల్డ్ వంటి గేమ్స్ రద్దయ్యాయి, వంటి స్టూడియోలు మూసివేయబడ్డాయి. జెని మ్యాక్స్,




రావెన్ సాఫ్ట్ వేర్, స్లెడ్జ్‌హ్యామర్ గేమ్స్, రేర్ వంటి అనేక స్టూడియోలు కూడా ఈ లేఆఫ్‌ల వల్ల ప్రభావితమయ్యాయి. 9,000 ఉద్యోగులు రోడ్డున..ఈ లేఆఫ్‌లలో వాషింగ్టన్ రాష్ట్రంలో మాత్రమే 830 ఉద్యోగాలు తొలగించబడ్డాయని అధికారిక సమాచారం ఉంది, ఇది ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ తొలగించిన ఉద్యోగాలలో సుమారు 9 కి సమానం. ఈ చర్యలు సంస్థ వ్యయ నియంత్రణ, మేనేజ్మెంట్ సరళీకరణ, మార్కెట్ డైనమిక్స్‌కు అనుగుణంగా మార్పులు చేయడం వంటి వ్యూహాత్మక అవసరాల నేపథ్యంలో తీసుకున్నాయి.దిశగా నూతన నిర్మాణంఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారీ పెట్టుబడులు దాదాపు 80 బిలియన్ పెట్టుబడులు వేస్తున్న మైక్రోసాఫ్ట్, ఈ మారుతున్న పరిస్థితులు అనుగుణంగా సంస్థ నిర్మాణాన్ని మరింత సజావుగా మలచే పనిలో ఉంది. వినియోగదారుల అవసరాలను వేగంగా తీర్చడమే కాక, నిర్వహణ ఖర్చులను తగ్గించడమే లక్ష్యంగా మేనేజ్మెంట్ స్థాయిలను సీరియస్‌గా కుదించుతోంది. ఈ ప్రణాళికలలో భాగంగానే, తాజా ఉద్యోగాల కోతలు చోటు చేసుకున్నాయి. మార్కెట్‌పై ప్రభావం భవిష్యత్ ప్రణాళికలుగత త్రైమాసిక ఆర్థిక నివేదిక ప్రకారం, మైక్రోసాఫ్ట్ 70 బిలియన్ ఆదాయాన్ని మరియు 26 బిలియన్ నికర లాభాన్ని నమోదుచేసింది.

# ఎలాన్ మస్క్‌ను డోజ్ రాకాసి తినేస్తుంది!

**ప్రపంచ బిలియనీర్,** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫ్లోరిడాలో జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ తనదైన శైలిలో మస్క్‌పై గళమెత్తారు. మస్క్‌కి లభిస్తున్న ప్రభుత్వ సబ్సిడీలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎలాన్ మస్క్‌కి ఎప్పుడూ ఏ ఒక్కరికి అందని స్థాయిలో సబ్సిడీలు లభిస్తున్నాయి. ఇవి లేకపోతే ఆయన వ్యాపారం నిలబడదుగానీ అని ట్రంప్ వ్యాఖ్యానించారు. విద్యుత్తు కార్ల తయారీ నుంచి రాకెట్ ప్రయోగాల వరకు మస్క్ బహుశా ప్రభుత్వ సాయంపైనే ఆధారపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలలో డోజ్" అనే పదం హాట్‌టాపిక్‌గా మారింది. డోజ్ అంటే ఓ రాక్షసం. అది మస్క్‌ను తినేసేలా ఉంటుంది. ఇప్పటివరకు మేము ఇచ్చిన సబ్సిడీలను కత్తిరిస్తే, ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల మిగులు ఉంటుంది. ఇప్పుడు మస్క్‌పై డోజ్‌ను ప్రయోగించాల్సిన పరిస్థితి వచ్చింది అని పేర్కొన్నారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్లుతో పెరిగిన



విభేదాలు ఇటీవల సెనేట్‌లో ఆమోదం పొందిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లుపై మస్క్ తీవ్రంగా వ్యతిరేకించారు. ట్వీట్ల వర్షం కురిపించిన మస్క్, ఆ బిల్లుకు మద్దతిచ్చిన నేతలను వచ్చే ఎన్నికల్లో ఓడించడమే తన లక్ష్యమని బహిరంగంగానే ప్రకటించారు. దీనిపై ట్రంప్ తీవ్రంగా స్పందించడంతో, ఇద్దరి మధ్య గల విభేదాలు మరింత ముదిరాయి.రాజకీయాల్లోకి మరింత లోతుగా మస్క్? ఈ పరిణామాలతో మస్క్ రాజకీ యాలపై మరింత ఆసక్తి కనబరిచే అవకా శముంది. ఆయన ట్వీట్లు ఇప్పటికే రాజకీ య పార్టీలు, పౌరసమాజాన్ని ప్రభావితం చేస్తు న్నాయి. ట్రంప్ విమర్శలతో మస్క్‌కు ఎదు రుగాలి తగ లడం ఖాయం.

# ఇండియా-అమెరికా మినీ ట్రేడ్ డీల్!

భారత్‌అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు జోరుగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో రెండు దేశాల మధ్య మినీ ట్రేడ్ డీల్ (మధ్యంతర వాణిజ్య ఒప్పందం) కుదరనున్నట్లు తెలుస్తోంది. 48 గంటల్లో అది ఖరారు కావొచ్చని, ఆదిశగా వాషింగ్టన్‌లో చర్చలు జరుగుతున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వ్యవసాయం డెయిరీ రంగం – ప్రధాన చిక్కుముడులు భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందంలో వ్యవసాయం, ఆటోమొబైల్, ఇండస్ట్రియల్ గూడ్స్, లేబర్ ఇంటెన్సివ్ ప్రొడక్ట్‌ల పైనే దృష్టి పెట్టారు. ముఖ్యంగా వ్యవసాయం, డెయిరీ రంగాల విషయంలో ఇరుదేశాల మధ్య చిక్కు ముడులు నెలకొన్నాయి. భారత్ పాల ఉత్పత్తుల



మార్కెట్‌ను విదేశీ సంస్థల కోసం తెరిచేందుకు సిద్ధంగా లేదు. మరోవైపు అమెరికా కొన్నిరకాల ఇండస్ట్రియల్ గూడ్స్‌కు, ఆటోమొబైల్ రంగంలో రాయితీలు కోరుతోంది. విద్యుత్తు కార్లు, వైన్స్, పెట్రోకెమికల్స్, డెయిరీ, యాపిల్, నట్స్, జన్యుపరమైన మార్పులు చేసిన పంటల విషయంలో లబ్ధి కోసం పట్టుబడుతోంది. ఇక, భారత్ నుంచి చేసుకొనే దిగుమతులపై ట్రంప్ యంత్రాంగం విధించిన 26 శాతం టారిఫ్‌లు జులై 9 వరకు అమల్లోకి రావు. ఇక బేస్‌లైన్ టారిఫ్ 10శాతం మాత్రం వర్తిస్తోంది. ఈ చర్చల సందర్భంగా భారత్ 26శాతం పన్నుపై రాయితీ కోరుతోంది. ట్రంప్ విధించిన టారిఫ్‌ల గడువు – కీలక సందర్భం మరోవైపు.. వాణిజ్య ఒప్పందంపై. కీలక ప్రకటన జులై 8 కంటే ముందే వెలువడవచ్చని నిన్న వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ చర్చలకు నాయకత్వం వహిస్తున్న వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వాషింగ్టన్‌లో ఉండి తుదివిడత సంప్రదింపులు మొదలుపెట్టారు. ఇప్పటికే ట్రంప్ విధించిన టారిఫ్‌ల సస్పెన్షన్ జులై 9వ తేదీ వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. ఎందుకంటే ఈ డెడ్‌లైన్‌ను మరోసారి పొడిగించే ఉద్దేశం తనకు లేదని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. అతి త్వరలోనే టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మినీ ట్రేడ్ డీల్ జరగొచ్చని తెలుస్తోంది. మినీ ట్రేడ్ డీల్ ప్రయోజనాలుదిగుమతులపై టారిఫ్ భారం తగ్గు తుంది. రెండు దేశాల మధ్య వ్యాపార సంబం ధాలు పునరుజ్జీవనం పొందుతాయి.

# పాక్ సెలబ్రిటీల సోషల్ మీడియా ఖాతాలపై నిషేధం

**పాకిస్తాన్ :** జమ్మూకశ్మీర్‌లో పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలు చాలావరకు క్షీణించిన సంగతి తెలిసిందే. అలాగే పాక్‌పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆ సమయంలో చాలామంది పాక్‌కు చెందిన ప్రముఖ సోషల్ మీడియా ఖాతాలపై భారత్‌లో నిషేధించారు. ఈ నిషేధం బుధవారం ఎత్తివేశారు. కానీ మళ్లీ గురువారం ఖాతాలను నిషేధించారు. షాహిద్ అఫ్రిది, హనియా అమీర్ సహా చాలామంది ప్రముఖులు ఈ లిస్ట్‌లో ఉన్నారు. అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు బుధవారం కొన్నిగంటల పాటు భారత్‌లో పాకిస్తానీ సెలబ్రిటీల సోషల్ మీడియా ఖాతాలు కనిపించాయి. కానీ మళ్లీ అవి ఇప్పుడు కనిపించడం లేదు. అఫ్రిది, ఫవాద్ కాన్, మహీరా ఖాన్ పేర్లను సెర్చ్ చేసినప్పుడు వాళ్ల అకౌంట్లు భారత్‌లో అందుబాటులో లేదని చూపిస్తోంది. సాంకేతిక కారణాల వల్ల ఇలా జరిగినట్లు తెలుస్తోంది. మరోవైపు వారి ఖాతాలను మళ్లీ నిషేధించినట్లు ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. బుధవారం కొంతసేపు పాకిస్తానీ సెలబ్రిటీల ఖాతాలు భారత్‌లో చాలా యూజర్లకు కనిపించాయి. అయితే గురువారం నాటికి మళ్లీ అవి నిషేధితంగా మారాయి. పాకిస్తానీ సెలబ్రిటీల ఖాతాలపై మొదటినుంచి నిషేధం చిన్నారులు హనియా అమీర్.. సర్దార్ జీ 3 చిత్రంలో భారత నటుడు దిల్జిత్ జోసాంజ్‌తో కలిసి నటించారు. దీంతో ఈ అంశం వివాదం చెలరేగింది. చివరికి హనియా ఖాతా కూడా భారత్‌లో నిషేధించారు. ఆమెతో పాటు మహీర్ ఖాన్, ఫవాద్ ఖాన్, షాహిద్ అఫ్రిది, మావ్రా హుకేన్, సబా కమర్, అలీ జాఫర్ లాంటి అనేక మంది పాక్ సెలబ్రిటీల ఖాతాలు భారత్‌లో కనిపించడం లేదు. ఇదిలాఉండగా పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్.. పాకిస్థాన్‌లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతా పాక్ భారత్‌పైకి డ్రోన్లతో దాడులకు



యత్నించగా వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. అలాగే పాక్‌లోని సైనిక స్థావరాలపై విరుచుకుపడింది. చివరికి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. హనియా అమీర్ ఇటీవల భారత నటుడు దిల్జిత్ దోసాంఝ్ సరసన "సర్దార్ జీ 3" చిత్రంలో నటించారు. ఈ నేపథ్యంలో ఆమె ఖాతాపై తీవ్ర విమర్శలు, చర్చలు తలెత్తడంతో ఆమె ఖాతాను కూడా నిషేధించారు.

# డాబర్ వ్యతిరేక ప్రకటనలు ఆపండి

**పతంజలి:** డాబర్ చ్యవన్‌ప్రాశ్‌ను లక్ష్యంగా చేసుకొని పతంజలి ఆయుర్వేద్ జారీ చేసిన ప్రకటనలను వెంటనే నిలిపివేయాలని ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు జస్టిస్ మణి పుష్కర్ణ ఆదేశాలిచ్చారు. అంతకుముందు.. తమ ప్రముఖ ఉత్పత్తులను అవమానిస్తూ పతంజలి వాణిజ్య ప్రకటనలు జారీ చేస్తోందని డాబర్ సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి తాజాగా ఈ ఆదేశాలు జారీ చేశారు. వివాదానికి కారణమైన ప్రకటనలు ఆయు ర్వేద గ్రంథాల్లో చెప్పినట్లు కేవలం తాము మాత్రమే చ్యవన్‌ప్రాశ్‌ను తయారు చేస్తామని పతంజలి తమ ప్రకటనలో చెబుతోంది. అంతేకాదు.. ఇతర సంస్థలు సరైన పరిజ్ఞా నంతో ఉత్పత్తులు చేయడం లేదని వెల్లడిం చింది. దీంతో డాబర్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయిం చింది. ఈ వాణిజ్య ప్రకటనలను నిలిపి వేయడంతోపాటు.. తమ పేరుకు భంగం కలిగించినందుకు రూ.2 కోట్ల మేరకు నష్టపరిహారం ఇప్పించాలని కోరింది. తమ ఉత్పత్తే సరైందని పతంజలి వాణిజ్య ప్రకటనల్లో తప్పుగా క్లెయిమ్ చేస్తోందని ఆరోపించింది. ఈ అంశంపై న్యాయస్థానం జులై 14న తదుపరి విచారణను చేపట్టనుంది. పతంజలి పై గతంలోనూ న్యాయస్థానాల నిఘా గతంలో కరోనా వైద్యం విషయంలో పతంజలి తప్పుడు ప్రచారం చేసినప్పుడు సుప్రీంకోర్టు ఆ సంస్థపై చర్యలు తీసుకొన్న విషయం తెలిసిందే. నాడు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆ సంస్థపై న్యాయపోరాటం చేసింది. ఇటీవలి కేసులోనూ పతంజలి ప్రకట నల బాష, పదజాలంపై హైకోర్టు తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేసింది.



# మేనమామ ప్రేమ కోసం భర్తను హత్య చేసిన నవ వధువు

**బీహార్ :** వివాహ బంధానికి విలువ రోజురోజుకూ పడిపోతోందన్న ఆవేదన సర్వత్రా వ్యక్తమవుతోంది. చిన్న చిన్న కారణాలకే హత్యలు, దారుణాలు చేసుకునే స్థాయికి సంబంధాలు దిగజారిపోవడం సమాజంలో ఆందోళన రేకెత్తిస్తోంది. తాజాగా బిహార్ లో జరిగిన ఓ దారుణ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. పెళ్లయిన కేవలం 45 రోజులకే ఓ నవ వధువు.. తన ప్రియుడైన మేనమామతో కలిసి కట్టుకున్న భర్తనే అత్యంత కిరాతకంగా హత్య చేయించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటన వివాహ వ్యవస్థపై పెరుగుతున్న అగౌరవం, అనైతిక సంబంధాల తీవ్రతను మరోసారి కళ్ళకు కట్టింది. ఘటన వివరాలు ఔరంగాబాద్ జిల్లాలోని బర్వాన్ గ్రామానికి చెందిన 25 ఏళ్ల ప్రియాన్షుకు రెండు నెలల క్రితం గుంజా దేవితో వివాహమైంది. అయితే, గుంజా దేవికి తన మేనమామ అయిన జీవన్ సింగ్ (55)తో పెళ్లికి ముందే ప్రేమ వ్యవహారం ఉంది. ఇద్దరూ పెళ్లి చేసుకోవాల నుకున్నా, వారి కుటుంబ సభ్యులు ఈ సంబంధాన్ని అంగీకరించలేదు. దీంతో గుంజా దేవి కుటుంబం ఆమె ఇష్టానికి విరుద్ధంగా ప్రియాన్షుతో బలవంతంగా పెళ్లి జరిపించింది. భర్తతో కాపురం ఇష్టం లేని గుంజా దేవి, అతడిని తమ దారి నుంచి తొలగించుకోవాలని తన మేనమామ జీవన్ సింగ్‌తో కలిసి కుట్ర పన్నింది. ఈ క్రమంలో జూన్ 25న ప్రియాన్షు తన సోదరి ఇంటికి వెళ్లి రైలులో తిరిగి వస్తున్నాడు. నవీ నగర్ స్టేషన్‌లో దిగిన తర్వాత తనను ఇంటికి తీసుకెళ్లేందుకు బైక్‌పై ఎవరినైనా పంపమని భార్య గుంజా దేవికి ఫోన్ చేసి చెప్పాడు. ప్రియాన్షు స్టేషన్ నుంచి ఇంటికి బైక్‌పై వస్తుండగా, మార్గమధ్యంలో ఇద్దరు వ్యక్తులు అతడిని అడ్డగించి కాల్చి చంపారు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తు, అనుమానాలు భర్త చనిపోయిన తర్వాత గుంజా దేవి ప్రవర్తనపై ప్రియాన్షు కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది. ఆమె గ్రామం విడిచి పారిపోయేందుకు ప్రయత్నించడంతో వారి అనుమానం మరింత బలపడింది. పోలీసులు గుంజా దేవి కాల్ రికార్డులను పరిశీలించగా, ఆమె తన మేనమామ జీవన్ సింగ్‌తో నిరంతరం ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు గుర్తించారు.

# హమాస్‌ను పూర్తిగా నిర్మూలించేస్తాం

**ఇజ్రాయెల్** ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ సైన్యం హమాస్‌ను పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ముందుకి సాగుతుందని ప్రకటించారు. హమాస్‌పై మంటలు కురిపిస్తున్న ఇజ్రాయెల్ సైన్యానికి పెరుగుతున్న అంతర్జాతీయ ఒత్తిడి మరియు దాని ద్వారా కిరాతకంగా జరిగే ఘర్షణల గురించి ఆందోళన వ్యక్తం అవుతున్నప్పటికీ, నెతన్యాహూ ప్రస్తుత పరిస్థితుల్లో హమాస్‌ను తుడిచిపెట్టడమే ఇజ్రాయెల్ యొక్క ప్రధానం కర్తవ్యమని స్పష్టం చేశారు. హమాస్ ఉండదు గాజా లో 60 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేందుకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ట్రంప్ ప్రకటన వేళ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్ ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని వ్యాఖ్యానించారు. హమాస్ ఉండదు.. హమాస్థాన్ ఉండదు. అని వ్యాఖ్యానించారు. గాజా అంశం లో తమ ప్రతినిధులు ఇజ్రాయెల్‌తో సుదీర్ఘ చర్చలు చేపట్టారని అధ్యక్షుడు ట్రంప్ తెలిపిన విషయం తెలిసిందే. గాజాలో 60 రోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీక రించిందని, ఆ స మయంలో అన్ని పార్టీలతో కలిసి యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తామన్నారు.


వార్త

మనస్సే అన్నిటికీ మూలం. శుభమైన ఆలోచనలు శుభ ఫలితాలను ఇస్తాయి. శాంతి మన లోపలే మొదలవుతుంది.

-గౌతమ బుద్ధుడు


# యోగి ఆదిత్య నాథ్ బయోపిక్ టీజర్ చూసారా!

**ఉత్తర ప్రదేశ్** ఆగస్ట్ 1న ప్రేక్షకుల ముందుకు రానున్న ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ బయోపిక్ అజయ్: ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ ఏ యోగ్గి సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేయగా, దీనిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. మహాకవి శ్రీశ్రీ అన్నట్లుగా కాదేదీ కవితకనర్హం అన్నట్టుగానే, కాదేదీ ఆదిత్యనాథ్ పాత్రను బాలీవుడ్ నటుడు అనంత్ జోషి పోషించడం విశేషం. గీశి దిలీ: రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహించిన ఈ బయోపిక్‌లో ప్రముఖ నటులు పరేష్ రావల్, పవన్ మల్హోత్రా, గరిమా విక్రాంత్ సింగ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. యోగి ఆదిత్యనాథ్ జీవితంలోని ఆసక్తికరమైన ఘట్టాలను, ఆయన ప్రస్థానాన్ని ఈ సినిమాలో




బయోపిక్‌కు అనర్హం అన్న రీతిలో ఇప్పుడు వివిధ రంగాల ప్రముఖుల జీవితాలను వెండితెరపై ఆవిష్కరిస్తున్నారు. సమాజంలో మంచిగానో, చెడుగానో ఏదో రకంగా ప్రాచుర్యం పొందిన వ్యక్తుల జీవిత కథలు సినిమాలుగా రూపుదిద్దుకుంటున్నాయి. గతంలో దేశ నాయకులైన మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ వంటి వారిపై బయోపిక్‌లు తెరకెక్కాయి. ఆ తర్వాత క్రీడా ప్రముఖుల జీవితాలను కూడా సినీ జనాలకు పరిచయం చేశారు. విస్మయకరమైన విషయం ఏమంటే, స్మగ్లర్ వీరప్పన్ లాంటి వివాదాస్పద వ్యక్తుల బయోపిక్‌లు సైతం రూపొందాయి. ఈ జాబితాలో తాజాగా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవిత కథ కూడా చేరింది. హిందీలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు అజయ్: ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ ఏ యోగి అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ చిత్రంలో యోగి కళ్ళకు కట్టినట్లు చూపించారని మేకర్స్ చెబుతున్నారు. ఆగస్ట్ 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, చిత్ర బృందం విడుదల చేసిన టీజర్ సినిమాపై అంచనాలను పెంచింది. ముఖ్యమంత్రిగా ఆయన సాధించిన విజయాలు, రాజకీయ ప్రస్థానం, అలాగే వ్యక్తిగత జీవితంలోని అరుదైన విషయాలను ఈ సినిమా ద్వారా తెలుసుకోవచ్చు. సాధారణంగా రాజకీయ నాయకుల బయోపిక్‌లు తరచుగా వివాదాలకు దారి తీస్తుంటాయి, అయితే ఈ సినిమా ఎలాంటి చర్చలకు దారితీస్తుందో వేచి చూడాలి. అయితే ఈ సినిమా ఎలాంటి చర్చలకు దారి ప్రస్తుతం యోగి ఆదిత్యనాథ్ ఉత్తర ప్రదేశ్‌లో ఒక శక్తివంతమైన రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన జీవిత కథను వెండితెరపై ఆవిష్కరించడం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# టెక్ కంపెనీలో భారీగా పెరుగుతున్న ఉద్యోగాల కొరత



**టెక్నాలజీ రంగంలో** ఉద్యోగులకు 2025 సంవత్సరం ఒక సవాలుగా మారింది. ప్రపంచవ్యాప్తంగా లక్షకు పైగా టెక్ ఉద్యోగాలకు కోత పడటంతో ఈ రంగంలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఖర్చుల తగ్గింపు, కంపెనీల పునర్వ్యవస్థీకరణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరణ వంటి అనేక అంశాలు ఈ పరిస్థితికి దారితీశాయి. మైక్రోసాఫ్ట్, ఇంటెల్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు కూడా వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్టు ప్రకటించడం ఈ రంగం యొక్క అనిశ్చితిని స్పష్టం చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక ఒత్తిళ్లు, బలహీనమైన వినియోగదారుల డిమాండ్ కూడా ఈ లేఆఫ్స్‌కు కారణమవుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితులు టెక్ రంగం యొక్క భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి. టెక్ రంగంలో భారీ సంఖ్యలో ఉద్యోగాల కోత కొనసాగుతోంది. తాజాగా మైక్రోసాఫ్ట్ తన గేమింగ్, ఎక్స్‌బాక్స్ విభాగాలపై దృష్టి సారించి ఏకంగా 9,100 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్టు ప్రకటించింది. వ్యూహాత్మక వృద్ధిపై దృష్టి పెట్టేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని ఎక్స్‌బాక్స్ హెడ్ ఫిల్ స్పెన్సర్ పేర్కొన్నారు. ఈ తొలగింపులు కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగానే జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ కూడా తన గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో 20 శాతం వరకు కోత విధించేందుకు సిద్ధమవుతోంది. సమర్థతను పెంచి, చిన్న బృందాలతో వేగంగా పనిచేయడమే తమ లక్ష్యమని కంపెనీ నూతన సీఈవో లిప్‌బు టాన్ తెలిపారు. ఇది కేవలం ఖర్చులను తగ్గించుకోవడమే కాకుండా, కంపెనీ యొక్క కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి ఉద్దేశించిన నిర్ణయమని ఆయన వివరించారు. అమెజాన్, గూగుల్, మెటా వంటి ఇతర అగ్రశ్రేణి కంపెనీలు కూడా ఇదే బాటలో నడుస్తున్నాయి. అమెజాన్ తన బుక్స్, కిండిల్ విభాగాలతో పాటు పలు ఇతర టీమ్‌లలోనూ ఉద్యోగులను తగ్గించింది. ఇది వినియోగదారుల అలవాట్లలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కంపెనీ తన వ్యాపార నమూనాను పునర్వ్యవస్థీ కరించుకుంటోందని సూచిస్తుంది.

# సనత్‌నగర్‌లో పేలిన రిఫ్రిజిరేటర్.. తప్పిన ప్రమాదం

**హైదరాబాద్** నగరంలోని సనత్‌నగర్‌లో పెను అగ్నిప్రమాదం తృటిలో తప్పింది. ఓ ఇంట్లో రిఫ్రిజిరేటర్ భారీ శబ్దంతో పేలిపోవడంతో మంటలు చెలరేగాయి. అదృష్టవశాత్తు ఈ ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. కానీ, ఇంట్లోని సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతైంది. మంటల్లో ఇంటి సామాగ్రి సర్వనాశనం వివరాల్లోకి వెళితే.. సనత్‌నగర్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్‌లో నివాసం ఉంటున్న సత్యనారాయణ అనే వ్యక్తి ఇంట్లో గురువారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఇంట్లో ఉన్న ఫ్రిజ్ ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలిపోయింది. వెంటనే మంటలు వ్యాపించి ఇంట్లోని ఫర్నిచర్, ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లడంతో పెను ముప్పు తప్పింది. అప్రమత్తంగా స్పందించిన ఫైర్ డిపార్ట్‌మెంట్ ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, హైడ్రా బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సంఘటనా స్థలాన్ని సందర్శించి, బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ఫ్రిజ్ పేలుడుకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు నమోదు చేసిన కేసు, దర్యాప్తు ప్రారంభం పోలీసులు కేసు నమోదు చేసి, ఫ్రిజ్ పేలడానికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజ్, లేదా తయారీ లోపం వంటి కోణాల్లో



పరిశీలన జరుగుతోంది. ప్రమాద నివారణకు ముందు జాగ్రత్తలు పాత ఫ్రిజ్‌లను వేళకు సర్వీస్ చేయించడం లేదా మార్చడం అవసరం. ఇంట్లో ఎలక్ట్రానిక్ పరికరాలకు విద్యుత్ సరఫరా బలాన్నిచ్చే ముప్పు లేకుండా చూసుకోవాలి. రాత్రి లేదా ఇంట్లో ఎవరూ లేని సమయంలో పరికరాలు ఆఫ్ చేసి ఉంచడం మంచిది. రాజకీయ ప్రతినిధుల స్పందన సంఘటనా స్థలానికి స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు, ప్రభుత్వం నుండి అందుబాటులో ఉన్న సాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు.

# బులియన్ మార్కెట్ కళకళ



**జూన్ నెలలో తగ్గిన బంగారం** ధరలుజూలై నెలలో రోజు రోజుకు పెరుగుతున్నాయి.గ్లోబల్ ఉద్రిక్తతల నేపథ్యంలో పెట్టుబడిదారులు మళ్లీ బంగారం సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దీంతో పసిడి ధరలు మళ్లీ నింగిని తాకేందుకు రెడీ అవుతున్నాయి.జూలై నెలలో మొదటి మూడు రోజు ల్లోనే బంగారం ధరల్లో భారీ పెరుగుదల చోటు చేసుకుంది. 24 క్యారెట్ బంగారం ధర రూ.1 లక్ష మార్క్‌కు దగ్గరలో ఉంది. అమెరికా డాలర్ బలహీనపటలం, అంతరాజ తీయ మార్కెట్లలో మళ్లీ నెలకొన్న అస్థిరత.. ట్రంప్‌టారిఫ్ దూకుడు, అలాగే వాణిజ్య రంగంలో నెలకొన్న అస్థిరత వంటి అంశాలు ఈ సారి బంగార ధరలను ప్రభావితం చేస్తు న్నాయి. బంగారానికి మళ్లీ డిమాండ్ జూలై 3 తేదీ గురువారం బంగారం ధరలను మనం పరిశీలిస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.99,330 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.91,050 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర రూ.74,500 వద్ద ట్రేడ్ అవుతోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో ఈ నెలలో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మళ్లీ ఆందోళన కలిగిస్తున్న రాజకీయ పరిస్థితులు, పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరగడంతో బంగారం ధరలు పెరిగే అవకాశం ఉందని10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,330 దగ్గర ట్రేడ్ అవుతోంది.అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,050 పలుకు తోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.74,500 గా నమోదైంది. విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బం గారం ధర రూ.99,330 దగ్గర ట్రేడ్ అవు తోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. రూ.91,050 పలుకుతోంది.

# పాకిస్తాన్ పేరును ప్రస్తావించని క్వాడ్ దేశాలు

**అమెరికాలో** జరిగిన క్వాడ్ దేశాల సదస్సు పహల్గాం దాడిని తీవ్రంగా ఖండించింది. కానీ, పాకిస్తాన్ పేరును ప్రస్తావించలేదు. ఇది క్రాస్ బోర్డర్ టెర్రరిజం, పాకిస్తాన్ నుంచి వచ్చిన టెర్రరిస్టులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు అని భారత్ పదేపదే చెబుతోంది. భారత్, పాక్ కాల్పుల విరమణ తర్వాత, పాకిస్తాన్ విషయంలో అమెరికా మెతక వైఖరి ప్రదర్శిస్తోందన్న సందేశాన్నిచ్చే ఇలాంటి ఘటనలు చాలానే జరిగాయి. పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్‌ను అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లో భోజనానికి ఆహ్వానించారు. ఆ తర్వాత పాకిస్తాన్ ట్రంప్ పేరును నోబెల్ శాంతి బహుమతికి సిఫార్సు చేసింది. ఈ సంఘటనలు పాకిస్తాన్‌కు దగ్గర య్యేందుకు అమెరికా ప్రయత్నిస్తోందనే సందేశాన్ని పంపాయి. గత వారం జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ - ఎస్‌సీవో (షాంఘై సహకార సంస్థ) సదస్సు సంయుక్త ప్రకటనపై సంతకం చేసేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించడం చర్చనీయమైంది. "ఉగ్రవాదం గురించే భారత్ ఆందోళన. భారత్ ఆందోళనపై ఒక దేశానికి అభ్యంతరాలు ఉన్నాయని, అందువల్ల సంయుక్త ప్రకటన తుదిరూపం దాల్చలేదు" అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. విదేశాంగ మంత్రుల సమావేశం ఈ సదస్సు జరిగిన వారం రోజుల అనంతరం, అమెరికాలో జరిగిన క్వాడ్ దేశాల (ఆస్ట్రేలియా, ఇండియా, జపాన్, అమెరికా) విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో క్వాడ్ దేశాలు ముక్తకంఠంతో పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండించాయి. ఈ సమావేశానికి ముందు, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, "ఉగ్రవాదం నుంచి తమ పౌరులను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది. ఆ హక్కును భారత్ వినియోగించుకుంటుంది. క్వాడ్‌లో మా భాగస్వామ్య దేశాలు దీనిని అర్థం చేసుకుని, అభినందిస్తాయని భావిస్తున్నా" అని జైశంకర్ అన్నారు.జైశంకర్ ప్రకటన పాకిస్తాన్‌కు బలమైన, స్పష్టమైన సందేశంగా నిపుణులు చూస్తున్నారు. భారత విదేశాంగ మంత్రి ప్రకటనపై విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి కన్వల్ సిబల్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. పాకిస్తాన్‌ను ఉద్దేశించి ట్రంప్, సెంట్‌కామ్ కమాండర్ ఇటీవల చేసిన ప్రకటనల నేపథ్యంలో.. అమెరికా విదేశాంగ మంత్రి




సమక్షంలో పాకిస్తాన్‌కు బలమైన, స్పష్టమైన, కచ్చితమైన సందేశాన్ని ఇచ్చారు" అని కన్వల్ సిబల్ ఆ పోస్టులో రాశారు. పహల్గాం దాడి విషయంలో .. సంస్థ నిర్మాణం, వాటి లక్ష్యాలు, భౌగోళిక రాజకీయ దృక్పథాల పరంగా క్వాడ్, ఎస్‌సీవో రెండూ భిన్న మైననవి. పహల్గాం దాడి విషయంలో రెండు సంస్థల వైఖరిలో ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. క్వాడ్ తమ సంయుక్త ప్రకటనలో, క్రాస్ బోర్డర్ టెర్రరిజం సహా టెర్రరిజం అన్ని రూపాలను, హింసాత్మక తీవ్రవాదాన్ని క్వాడ్ తీవ్రంగా ఖండిస్తోంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పరస్పర సహకారంపై తన సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తోంది. 2025 ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ మరణించారు. అనేక మంది గాయపడ్డారు" అని పేర్కొంది. బలూచిస్తాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాల్ల గురించి ప్రస్తావించింది షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ ఉమ్మడి ప్రకటనను పాకిస్తాన్ అనుకూల ప్రకటన్గగా భారత్ పరిగణించినట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. ఎందుకంటే, అది "పహల్గాంలో దాడ్డి గురించి ప్రస్తావించలేదు కానీ "బలూచిస్తాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాల్ల గురించి ప్రస్తావించింది. బలూచిస్తాన్ స్వాతంత్ర్య పోరాటానికి భారత్ మద్దతిస్తోందని పాకిస్తాన్ ఆరోపించింది. అయితే, భారత్ ఈ ఆరోపణలను తిరస్కరిస్తూ వస్తోంది. ఎస్‌సీవోలో రష్యా కూడా సభ్యదేశం. భారత్ విషయంలో ఉమ్మడి ప్రకటనకు సంబంధించి రష్యా సమ్మతిపై కూడా ప్రశ్నలు తలెత్తాయి. ఆసియాలో పాశ్చాత్య దేశాల ప్రభావాన్ని పరిమితం చేసేందుకు చైనా, రష్యా, మరో నాలుగు మధ్య ఆసియా దేశాలు కలిసి 2001లో షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశాయి. 2017లో భారత్, పాకిస్తాన్ ఈ సంస్థలో భాగంగా మారాయి. చైనా ఆధిపత్యానికి సవాల్ తూర్పు చైనా సముద్రం, దక్షిణ చైనా సముద్రంలో నెలకొన్న పరిస్థితులపై ఇటీవలి క్వాడ్ సదస్సు ఆందోళన వ్యక్తం చేసింది. "తూర్పు చైనా సముద్రం, దక్షిణ చైనా సముద్రంలో యథాతథ స్థితిని బలప్రయోగం ద్వారా మార్చాలనుకునే ఏకపక్ష ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం" అని క్వాడ్ తన ఉమ్మడి ప్రకటనలో పేర్కొంది. చైనాను ఎదుర్కోవడానికి ఆస్ట్రేలియా, భారత్, జపాన్‌లతో సంయుక్తంగా భారీ ఖనిజ వనరుల ప్రాజెక్టును అమెరికా ప్రకటించింది.

# ఓటీటీలోకి వచ్చిన థగ్ లైఫ్ స్ట్రీమింగ్ ఎక్కడంటే?

**యూనివర్సల్ హీరో కమల్ హాసన్,** లెజెండరీ దర్శకుడు మణిరత్నం కలయికలో భారీ అంచనాలతో తెరకెక్కిన చిత్రం థగ్ లైఫ్". త్రిష కథానాయికగా, నటుడు శింబు కీలక పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన మొదటి రోజు నుంచే థియేటర్లలో ఆశించిన స్పందన రాక, ఫ్లాప్ టాక్‌ను ఎదుర్కొంది. కమల్ హాసన్, మణిరత్నం వంటి దిగ్గజాల కాంబినేషన్ కావ డంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొ న్నాయి. అయితే, బాక్సా ఫీస్ వద్ద ఈ సినిమా బోల్తా పడటంతో, త్వరగా ఓటీటీలోకి వస్తుందనే వార్తలు గుప్పు మన్నాయి. ఈ వార్తలు ఇప్పుడు నిజమయ్యాయి. నెట్‌ఫ్లిక్స్ థగ్ లైఫ్" చిత్రాన్ని ఊహించిన దానికంటే ముందుగానే విడుదల చేసింది. మొదట హిందీ వెర్షన్ ఆలస్యంగా వస్తుం దని వార్తలు వచ్చినా, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏకకాలంలో స్ట్రీమింగ్ ప్రారంభమైంది. ఇది సినిమా అభిమానులకు శుభ వార్త అని చెప్పాలి. థగ్ లైఫ్" సినిమా డిజి టల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ విడుదల కంటే ముందే భారీ ధరకు కొనుగోలు చేసింది. సాధారణంగా, సినిమా థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ చేసేలా ఒప్పందం కుదుర్చుకుంటారు. అయితే, ఈ సినిమాకు థియే టర్లలో నెగెటివ్ టాక్ రావడంతో, కేవలం నాలుగు వారాల్లోనే నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్ ప్రారంభిం చింది. తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీతో సహా అన్ని ప్రధాన భాషల్లో ఇప్పుడు థగ్ లైఫ్" అందు బాటులో ఉంది. కర్ణాటకలో ఈ చిత్రం బ్యాన్ కావడంతో, అక్కడి అభిమానులు సినిమాను థియేటర్లలో చూడలేకపోయారు. ఇప్పుడు ఓటీటీ ద్వారా




వారికి ఈ సినిమా చూసే అవకాశం దక్కింది. ఇది వారికి ఒక గొప్ప ఊరటని చెప్పొచ్చు. దిగ్గజాల కలయిక, కథా లోపం ఈ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందించగా, రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మితమైంది. మణిరత్నం - కమల్ హాసన్ కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్‌కు తగ్గ కథ, ఎమోషనల్ కంటెంట్ లేకపోవడం వలనే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడిందని విశ్లేష కులు అభిప్రాయ పడుతున్నారు. కమల్, మణిర త్నం, రెహమాన్ వంటి దిగ్గజాలు కలిసి రూపొం దించిన సినిమా కావడంతో, ఓటీటీ వేదికగా ప్రేక్షకులు ఈ సినిమాని మరింత ఆసక్తితో వీక్షించే అవ కాశం ఉంది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమాను చూసి ఆస్వాదించవచ్చు థగ్ లైఫ్" ఓటీటీ విడు దల, సినిమాను చూడాలనుకున్న వారికి గొప్ప అవకాశం కల్పించింది.

# దలైలామా ఎవరు? వారసుడి ఎంపికలో చైనా జోక్యం ఎందుకు?

**టిబెట్‌కు** చెందిన బౌద్ధ మత గురువు దలైలామా(90) తన మరణం తర్వాత తనకు వారసుడు ఉంటాడని బుధవారం ఒక వీడియో సందేశంలో చెప్పారు. తన వారసుడిని గుర్తించే ప్రక్రియ పూర్తిగా గాడెన్ ఫోడ్రాంగ్ ఫౌండేషన్ చూసుకుంటుందని ఈ విషయంలో జోక్యం చేసుకునే హక్కు మరెవరికీ లేదని" ఆయన అన్నారు. అంతేకాదు, తన వారసత్వం కొనసాగాలని 14 ఏళ్లుగా టిబెట్, మంగోలియా, రష్యా, హిమాలయ ప్రాంతం, చైనాలోని బౌద్ధ మద్దతుదారుల నుంచి అభ్యర్థనలు వస్తూనే ఉన్నాయని ప్రస్తుత దలైలామా చెప్పారు. టిబెటన్ బుద్ధిజం విశ్వాసాల ప్రకారం, దలైలామాలు మరణం తర్వాత మరొక శరీరంలో పునర్జన్మ పొందు తారు. చైనా సొంతంగా దలైలామాను ఎంపిక చేయవచ్చనే ఆందోళనల మధ్య ఈ ప్రకటన వెలువడింది. దీనిక ప్రతిస్పందిస్తూ, దలైలామా పునర్జన్మను చైనాలోనే గుర్తించాలని, అది కూడా కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో అని చైనా పేర్కొంది. 1951లో టిబెట్‌ను చైనా స్వాధీనం చేసుకుంది, దలైలామాను వేర్పాటు వాదిగా చూస్తోంది. దలైలామాను అవలోకితేశ్వర (చెన్రెజిగ్ కరుణామయుడైన బుద్ధుడు) అవతారంగా భావి స్తారు. హిందువులు, జైనుల మాదిరిగానే, బౌద్ధులు కూడా పునర్జన్మను విశ్వసిస్తారు. టిబె టన్ బౌద్ధమత విశ్వాసాల ప్రకారం.. గొప్ప ఆధ్యాత్మిక శక్తి ఉన్న వ్యక్తులు ఎప్పుడు, ఎక్కడ పునర్జన్మ పొందాలో ఎంచుకుంటారు. ప్రస్తుత దలైలామా 1935 జూలై 6న ఈశాన్య టిబెట్‌లోని ఒక పేద వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆయనకు తల్లిదండ్రులు పెట్టిన పేరు లామో ధోండుబ్. రెండు సంవత్సరాల వయస్సులోనే లామోను 13వ దలైలామా పునర్జన్మగా గుర్తించారు. ఒకే ఆత్మ మళ్లీ మళ్లీ పుడుతుం దని టిబెటన్లు విశ్వసిస్తారు" అని 1985 నుంచి దలైలామాకు అనువాదకుడిగా ఉన్న డాక్టర్ తుప్టెన్ జిన్పా అన్నారు. బౌద్ధమతా నికి 2,500 సంవత్సరాల చరిత్ర బౌద్ధమ తానికి 2,500 సంవత్సరాల చరిత్ర ఉంది, కానీ దలైలామా వ్యవస్థ ఆ తర్వాతే పుట్టింది. మొదటి దలైలామా 1391లో జన్మించిన గెడున్ ద్రప్ అని అబెర్డీన్ యూనివర్సిటీలో స్కాటిష్ సెంటర్ ఫర్ హిమాలయన్ రీసర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ మార్టిన్ ఎ మిల్స్ అన్నారు. కానీ, ఈ బౌద్ధ గురువు పునర్జమ్మ భావన అంతకు 300 ఏళ్ల ముం దు నుంచే ఉందని మార్టిన్ చెప్పారు. దలైలామాను ఎలా ఎంపిక చేస్తారు? దలైలామా ఎంపిక చాలా సుదీర్ఘమైన, కష్టతరమైన ప్రక్రియ్థ అని డాక్టర్ తుప్టెన్ జిన్పా అంటున్నారు. దీనికి సంవత్సరాలు పట్టవచ్చు. 14వ దలైలామాను కనుగొనడానికి నాలుగు సంవత్సరాలు పట్టింది. దలైలామా మరణించిన తర్వాత, ఉన్నత స్థాయి సన్యాసులు అదే సమయంలో జన్మించిన బాలుడి కోసం వెతుకుతారు. దీనికోసం వారు కొన్ని సంకేతాలు, ఆధారాలను ఉపయోగిస్తారు. చైనా జోక్యం ఎందుకు? 1950లో చైనా వేల మంది సైనికులను టిబెట్‌లోకి పంపి ఆ ప్రాంతంపై నియంత్రణను ప్రారంభించింది. 1959లో టిబెటన్లు చైనాకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడానికి ప్రయత్నించి విఫలమయ్యారు, ఆ తర్వాత దలైలామా భారత్‌కు పారిపోయి ప్రవాస ప్రభుత్వాన్ని ప్రారంభించారు.టిబెట్ ప్రభుత్వాన్ని నడిపించే బాధ్యత నుంచి దలైలామా వైదొలిగినప్పటికీ, చాలామంది ఇప్పటికీ ఆయనను చైనా పాలనకు వ్యతిరేక చిహ్నంగానే చూస్తున్నారు.ఈసారి తన పునర్జమ్మ టిబెట్ వెలుపల ఉండవచ్చని దలైలామా గతంలో చెప్పారు.కాగా, దలైలామా రాజకీయ బహిష్కరణకు గురైన వ్యక్తి అని, మతాన్ని ఉపయోగించి దేశాన్ని విభజించడానికి ప్రయత్నిస్తున్నారని చైనా ఆరోపించింది. చైనా జోక్యంపై మానవ హక్కుల సంఘాలు ఆందోళనలు టిబెట్ వ్యవహారాల్లో చైనా జోక్యంపై మానవ హక్కుల సంఘాలు ఆందోళనలు వ్యక్తం చేశాయి."టిబెట్ మతపరమైన ఆచారాలలో రాజకీయ జోక్యాన్ని చైనా అధికారులు వెంటనే ఆపివేయాలి. మతపరమైన వారసత్వాన్ని నియంత్రణకు ఒక సాధనంగా ఉపయోగించవద్దు" అని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ చైనా డైరెక్టర్ సారా బ్రూక్స్ ఒక ప్రకటనలో తెలిపారు. దలైలామా భారత్‌లో ఎందుకు ఉంటున్నారు? 1959లో దలైలామా యువకుడిగా ఉన్న సమయంలో టిబెట్ నుంచి తప్పించుకుని వచ్చి భారత్‌లో నివసిస్తున్నారు. 1959 మార్చి 10న, ఒక చైనా జనరల్ దలైలామాను నృత్య ప్రదర్శనకు ఆహ్వానించారు.



# సునామీ భయంతో జపాన్ వణుకు

ఈ ప్రపంచంలో భవిష్యత్తులో ఏం జరగ బోతుందని ముందే కొందరు జ్యోతిష్యులు అంచనా వేస్తుంటారు. అయితే కరోనావస్తుందని ముందుగానే గ్రహించి 20 ఏళ్ల కిందట తన పుస్తకంలో బాబా వంగా రాశారు. సరిగ్గా రాసినట్లు జరగడంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు బాబా వంగా పేరు మారు మ్రోగుతుంది. జూలై 5న సునామీ రాబోతుందని, జపాన్ అంతం అవుతుం దని బాబా వంగా ప్రిడిక్షన్ చెబుతోంది. ఇంతకీ బాబా వంగా తన ప్రిడిక్షన్‌లో సునామీ గురించి ఏం రాశారు? నిజంగానే సునామీ వస్తుందా? ఈ ప్రపంచం అంతం అవుతుందా? లేకపోతే కేవలం జపాన్ అంతం అవుతుందా? బాబా వంగా ఎవరు? ఎందుకు అంత పాపులర్? జూలై 5వ తేదీన ప్రళయం వస్తుందని జపాన్‌కు చెందిన న్యూ బాబా వంగా తన ప్రిడిక్షన్‌లో రాశారు. జపాన్, ఫిలిప్పీన్స్ దేశాల మధ్య సముద్ర గర్భంలో ఒక చీలిక ఏర్పడుతుందని, ఈ సునా మీలో కోట్లాది మంది ప్రజలు చనిపోతారని ఆ బుక్‌లో బాబా వంగా రాశారు. ఇకపై జపాన్ దేశం ప్రపంచ పటంలో ఉండదని బాబా వంగా పుస్తకంలో రాసి ఉంది. ప్రసిద్ధ ఆర్టిస్ట్ రియో టక్స్ కీని జపాన్ బాబా వంగా అని పిలుస్తారు. ఇతను 1999లో ది ఫ్యూచర్ ఐసా లో అనే పుస్త కం రాశారు. ఇందులో భవిష్యత్తులో ఏం జరగ బోతుందని దివ్యదృష్టితో చూసి పుస్తకంలో లిఖించారు. అయితే మొదటిలో ఈమె పెద్ద ఫేమ స్ కాలేదు. కానీ కాలక్రమేణా ఆమె రాసినవి అన్ని జరగడంతో బాగా పాపులారిటీ వచ్చింది. ఇప్పుడు జూలై 5వ తేదీన జపాన్‌లో సునామీ వస్తుందని రాసి ఉంది. మరి ఇది నిజం అవుతుం దో లేదో చూడాలి. ఈవన్నీ వాస్తవంగా జరిగి పోవడంతో, ఆమెకు బల్కన్ నోస్ట్రడామస్" అనే బిరుదు కూడా దక్కింది. సత్యం? ఊ? - శాస్త్రవేత్తల స్పందన ఇప్పటి వరకు బాబా వంగా చెప్పి న కొన్ని విషయాలు నిజమయ్యాయి. 1995లో కోబ్



భూకంపం, 2011 తోహోలో భూకంపం, 2020లో కరోనా వైరస్, ఫ్రెడ్డీ మెర్క్యూరీ మరణం కూడా బాబా వంగా తన పుస్తకంలో రాశారు. ఇవన్నీ నిజం కావడంతో ఇప్పుడు జపాన్ సునామీ కూడా వస్తుందని, ఇక అంతం అయిపోతుందని జపాన్ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మరి జపాన్ దేశం ప్రపంచ చిత్ర పటంలో ఉంటుందో లేదో తెలియాలంటే జూలై 5వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.